తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :78 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం సెప్టెంబర్ 12, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

- పదిమంది మావోల మృతి



**ఖమ్మం,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు- చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మిగతా2లో...



## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన సిఎం**

**సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ మిగతా2లో...

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

# చేసే ఛాన్స్

**రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు**

**హాజరుకానున్న మోడీ తదితరులు**

**మహా గవర్నర్‌గా రాజీనామా..**

**గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు**

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో మిగతా2లో...

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు

# నిర్దిష్ట గడవు

**కేసులో ముగిసిన విచారణ..తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ మిగతా2లో...

## ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం

**డెహ్రాడూన్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** ఉత్తరాఖండ్‌లో వరద బాధిత ప్రాంతాలకు విపత్తు సాయంగా రూ. 1200 కోట్లు ప్రధాని మోడీ గురువారం ప్రకటించారు. వైపరీత్యాల వల్ల మిగతా2లో...



## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు

# పూర్తి చేయండి

**కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం**

**భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు**

**పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు**

**శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్**

**రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** పెండి ంగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని మిగతా2లో...



## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

**- రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు**

**ట్వీట్ చేసిన కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా2లో...

## ఓట్ చోరీపై అణుబంబులాంటి

# ఆధారాలు

- పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్



**లక్నో,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి మిగతా2లో...

## యూరియా కృత్రిమ కొరతకు

# కాంగ్రెస్ కారణం

**- జాబ్ క్యాలెండర్ ప్రకటించినా నియామకాలు నిల్**

**- మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**



**హైదరాబాద్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** కాంగ్రె స్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. అమీర్ పేట్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశా రు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు- దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ- లను నడుపుతూ భావితరాలను మిగతా2లో...




## గొర్రెల స్కామ్ కేసులో

# ఈడి దూకుడు

**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**

**కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి**

## 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ- సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు- పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ-ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

(మొదటి పేజీ తరువాయి)

గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు.అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం

(మొదటి పేజీ తరువాయి)


మృతులైన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 వేలు వంతున ప్రకటించారు. అనాథలైన పిల్లలకు పిఎం కేర్స్ పథకం కింద సాయం చేస్తామన్నారు. బాధిత కుటుంబాలను కలుసుకుని పరామర్శించారు. విపత్తులో క్షేత్రస్థాయిలో బాధితులకు సహాయం అందించిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సిబ్బందిని, వాలంటీర్లను అభినందించారు. బాధితుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. జాలీ గ్రాంట్ విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి కష్టసమయంలో బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ సర్కార్ అసమర్ధత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్ధత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్




**హైదరాబాద్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** తెలంగాణలో బిసిలకు 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్ అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. 42శాతం రిజర్వేషన్‌ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదం చేసుకొని, గవర్నర్ ఆమోదానికి పంపించిన విషయం తెలిసిందే. జనాభా ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం విధితమే. బిసిల రిజర్వేషన్‌లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్ ఎన్నికలకు, ఎంపిటిసి ఎన్నికలకు మండలం యూనిట్ గా, ఎంపిపి, జడ్పీటిసి ఎన్నికలకు జిల్లా యూనిట్ గా, జడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్ గా పరిగణించనున్నారు.

# ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలు బయటపెడతానని అన్నారు.తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్సిఎ÷-లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గడ్డిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్న్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ-అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**

**కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి**

**హైదరాబాద్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయారంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ.ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ.ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శం:మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,సెప్టెంబర్11(తెలుగు వెలుగు):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులతో కలిసి సమీక్షించారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అందుకే స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను బీసీల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడ్డుకుంటోందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించామని అన్నారు. ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని ఈ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించారు.

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

**హైదరాబాద్,11(తెలుగు వెలుగు):** మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ఫ్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్దం చేస్తున్నారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

(మొదటి పేజీ తరువాయి)

అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.



# అటల్ జీ కరాటే టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**జపాన్ షోటోకాన్ కరాటే డో కన్నింజుకు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిసెంబర్ 7 న జరిగే అటల్ జీ కరాటే టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. కరాటే అనేది జపాన్‌లోని ఒకినావా ద్వీపం నుండి వచ్చిన ఒక సాంప్రదాయ యుద్ధ కళ.ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డిసెంబర్ 7 న జరగనున్న అటల్ బిహారీ వాజపేయి జన్మదినోత్సవం సందర్భంగా జరగబోయే స్టేట్ లెవెల్ అటల్ జీ స్టేట్ కరాటే టోర్నమెంట్ పోస్టర్ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు. రాకెట్ బ్లాక్ బెల్ట్, ఐదవ డాన్ ఎగ్జామినర్, తూర్పుగోదావరి జిల్లా ఇన్స్ట్రక్టర్ కర్రి నాగిరెడ్డి, కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల వెంకటరావు, అనపర్తి సొసైటీ అధ్యక్షులు, టిడిపి అనపర్తి మండలం అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), పొలమూరు సొసైటీ అధ్యక్షులు సత్తి సత్యనారాయణ రెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి, గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయ కర్త రావాడ నాగు, కర్రి రాజారెడ్డి పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర ఐటి వింగ్ కార్యదర్శి సునీల్ రెడ్డికి శుభాకాంక్షలు



**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**వైసిపి రాష్ట్ర అనుబంధ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా చింతా సునీల్ రెడ్డి ని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. అనపర్తి మండలం రామవరం కు చెందిన చింతా సూర్యనారాయణ రెడ్డి అలియాస్ సునీల్ రెడ్డి గతంలో అనపర్తి నియోజకవర్గ పార్టీ ఐటి విభాగం అధ్యక్షునిగా పనిచేశారు.కాగా ఐటీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సునీల్ రెడ్డికి అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సునీల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ అనపర్తి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ కొండేటి భీమేష్ ఇంకా పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్లాస్టిక్ వాడకం మానవ ఆరోగ్యానికి హాని: ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):** ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణాన్ని మాత్రమే కాకుండా మన ఆరోగ్యాన్ని, భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని కూడా ఇబ్బందులకు గురి చేస్తుందని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం పెదపూడి మండలం కుమార ప్రియం పంచాయతీ కార్యదర్శి సుంకర వీరాస్వామి, సర్పంచ్ బెరద సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి ప్రజా ఆరోగ్య సిబ్బందితో కలిసి తడి పొడి చెత్త విడివిడిగా ఇవ్వటం, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు తమ ఇండ్లతో పాటు డ్రైన్, వీధులు శు భ్రంగా ఉంచాలని కోరారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గంజి కేదార్ ఎంతో కృషి చేశారు





**సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 11** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గంజి కేదార్ ఎంతో కృషి చేశారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్ డివిజన్ లోని సుందర్ నగర్ వెల్ఫేర్ కల్చరల్ హాల్ లో కేదార్ ప్రధమ వర్ధంతిని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కేదార్ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, సురేష్ గౌడ్, ఖలీల్, కొలన్ భూపాల్ రెడ్డి, జమీర్, పురుషోత్తం తదితరులు ఉన్నారు. **సురేందర్ సింగ్‌కు పరామర్శ** మైనార్టీ కమిషన్ మాజీ సభ్యుడు సురేందర్ సింగ్ ను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. సురేందర్ సింగ్ తండ్రి జీవన్ సింగ్ ఇటీవల మరణించారు. గురువారం బి కె గూడ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ నాయకులు కర్నాకర్ రెడ్డి, అశోక్ యాదవ్, పీయూష్ గుప్తా, వేణు గౌడ్, గోపిలాల్ చౌహాన్, బాబా, గుడిగే శ్రీనివాస్ యాదవ్, ఆకుల రాజు, హరిసింగ్, కుమార్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పని చేయించడం రాజ్యాంగ విరుద్ధం: రామిరెడ్డి

## సమస్యల పరిష్కారానికి ఏపీ జీవీఏ డిమాండ్






**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి, బిక్కవోలు):**ప్రభుత్వం దీర్ఘకాలంగా పరిష్కరించకుండా ఉన్న తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ విలేజ్ వార్డ్ సెక్రటేరియేట్ ఉద్యోగుల సంఘం (ఏపీజీవీఏ) డిమాండ్ చేసింది. గురువారం తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బిక్కవోలు,అనపర్తి మండల అభివృద్ధి అధికారులకు ఏపీజీవీఏ వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సంఘ అనపర్తి తాలూకా శాఖ ఉపాధ్యక్షులు రామిరెడ్డి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు వివరించారు. ఇంటింటి సర్వే, ఇతర అదనపు పనుల పేరుతో సచివాలయ ఉద్యోగులను ప్రధాన విధుల నుండి పక్కకు మళ్ళిస్తున్నారని ఇది ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తుందని అన్నారు.సచివాలయ ఉద్యోగులకు సకాలంలో ఇంక్రిమెంట్లు, జూనియర్ అసిస్టెంట్ కు సమాన హోదా కల్పించాలని రామిరెడ్డి డిమాండ్ చేశారు. పని వేళలు,సెలవుల నిబంధన అమలు చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమని రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రస్థాయిలో ఇప్పటికే ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మండల స్థాయి అధికారులు కూడా తెలియజేయడం జరిగిందని రామిరెడ్డి చెప్పారు. తమ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు దిగక తప్పదని ఆయన పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మండల అధికారులు సచివాలయ ఉద్యోగుల ఆందోళనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆమె ఇచ్చినట్లు రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు, అనపర్తి మండలాల్లోని సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపనకు త్వరలోనే శ్రీకారం

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఆహ్వానించిన షాద్ నగర్ జేఏసీ నేతలు







తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి తొలి దశ మరియు మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరులను ఎల్లప్పుడూ స్మరించుకునే విధంగా వారి జ్ఞాపకార్థం అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపనకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను హైదరాబాదులోని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ నేతలు కలిసి ఆహ్వానించడం జరిగిందని,ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని అన్నారు, అలాగే అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించి, అట్టి స్తూపం యొక్క నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో నిర్మించబోయే అమరవీరుల స్థూపం చరిత్రలో నిలిచే విధంగా, ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా, తెలంగాణ సాధించడంలో అమరులైన వారినీ స్మరించుకునే విధంగా ఈ స్థూపం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఏం జనార్ధన్ మాట్లాడుతూ ఈ వారంలోనే ఒక తేదీని ప్రకటిస్తామని, ఆరోజు అమరవీరుల స్థూప నిర్మాణానికి భూమి పూజ చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ లు ముఖ్య అతిథులుగా వస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్, జేఏసీ కన్వీనర్, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,గొర్ల రాము,అర్జునప్ప తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం



**సదాశిపేట సెప్టెంబర్ 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఈరోజు సదాశివపేట మండల పట్టణ పరిధిలోని ఎన్ గార్డెన్లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ గారు రావడం జరిగింది వారితో పాటు జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ కురుమ పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ముందుగా ఎంఆర్ఎఫ్ యూనియన్ నూతన అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ గారికి మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడినటువంటి కార్యవర్గం కురుమ కుల సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కురుమ కుల సంఘానికి సేవలు అందించాలని తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గూడెం మల్లయ్య డా శ్రీహరి సాయికుమార్ మోహన్ శ్రీకాంత్ సత్యనారాయణ పెద్దగొల్ల నగేష్ సోమశేఖర్ గడ్డమీది సత్యనారాయణ రమేష్ నూతన కార్యవర్గం అధ్యక్షులు శివలింగ్ నర్సింలు ప్రధాన కార్యదర్శి రవి శ్రీశైలం మాణిక్యం మల్లేశం ఒగ్గు బుచ్చయ్యా అశోక్ మరియు కురుమ యువత కార్యవర్గం అధ్యక్షులు సురేష్ ప్రధాన కార్యదర్శి అక్షయ్ మరియు కురుమ కుల సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ : దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని శ్రీ అంబ భవాని మాత దేవాలయం అభివృద్ధికి ఫరూక్ నగర్ పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, కొందుర్గు పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కేశంపేట పిఎసిఎస్ చైర్మన్ జగదీశ్వర్, చేగూరు పిఎసిఎస్ చైర్మన్ అశోక్ 2 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు ఈ విరాళాన్ని గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా శ్రీ అంబ భవానీ మాత దేవాలయం చైర్మన్ ముత్యాల రాజుకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... ప్రాచీన దేవాలయాలు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తాయని అన్నారు పురాతన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు దేవాలయాలలో భక్తులకు కావలసిన వసతులను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో భాగంగానే అంబా భవాని మాత దేవాలయానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల విధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న విధులకు దాహతల సహకారం తోడైతే ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. అంబా భవాని మాత దేవాలయం అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలను అందజేయడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. మనం ఎంత సంపాదించామనేది ప్రధానం కాదని సమాజానికి మన వంతుగా ఏం చేస్తున్నామన్నది ముఖ్యమన్నారు అనంతరం ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందించిన దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివకుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు నారం శ్రీపాదరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నారం పెంట రెడ్డి ఆర్ల యాదయ్య యాదవ్ పాల్గొన్నారు..

# మహిళల ఉపాధికి సహకారం అందిస్తా..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## సయ్యద్ ఆలియా సుల్తాన ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం..



మహిళలు ఉపాధి దిశగా నిల తొక్కుకునేందుకు కావలసిన సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సయ్యద్ ఆలియా సుల్తానఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి కోర్సులలో శిక్షణ అందిస్తున్నారు. నేడు అంజుమన్ ఫంక్షన్ హాల్ లో నిర్వాహకురాలు ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో 300 మంది మహిళలు మహిళలకు వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ విచ్చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అక్కడ మైనారిటీ మహిళలకు బీద మరియు పేద మహిళలకు కుట్టు శిక్షణ మరియు బ్యూటీ పార్లర్ కోర్సులలో 60 రోజులు శిక్షణ కొరకు కావలసిన సౌకర్యాలతో పాటు ట్రైనింగ్ సామాగ్రి టీచర్స్ శాలరీ తను తన తరపున మహిళా మణులకు అందిస్తానని హామీ ఇచ్చారు. దానితోపాటు అంజుమన్ ఫంక్షన్ హాల్ కమిటీ సభ్యులందరూ కలిసి అంజుమన్ ఫంక్షన్ హాల్ ను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు. ఇందులో ఎంఐఎం నేత గౌస్, మహమ్మద్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహిళలు పాల్గొన్నారు..

# సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనకు సిద్ధం



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):** రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ జేఏసీ సంఘం పిలుపుమేరకు పెదపూడి మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన గ్రామ సచివాలయం ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఇంచార్జ్ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. గురువారం పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో తమ సమస్యలు 15 రోజుల్లో పరిష్కరించాలని లేకపోతే ఐక్యవేదిక తరపున ఉద్యోగుల నియమ నిబంధనలకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఇంచార్జ్ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి కి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎన్ వెంకట్ (దోమాడ), మహిళా పోలీస్ చింతా అమల్(కరకుదురు), పెదపూడి వెల్ఫేర్ జై గణేష్, డిజిటల్ అసిస్టెంట్ బి రవి తదితరులు ఉన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# అది చిరుత కాదు.. హైనా

- శ్రీ బాలాజీ టౌన్షిప్ ప్రాంతాలను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు
- ఊపిరి పీల్చుకున్న స్థానికులు






రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శ్రీ బాలాజీ టౌన్షిప్, సిరిసంపదలు చుట్టుపక్కల ప్రాంతాల్లో సంచరిస్తున్నది చిరుత పులి కాదని అది హైనా అని షాద్ నగర్ అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న జంతువుల ఖాళీ జాడల ఆధారంగా పది హైనా అని స్పష్టం చేశారు. గురువారం హలో షాద్ నగర్ సోషల్ మీడియా గ్రూపులో వచ్చిన కథనం ఆధారంగా ఫారెస్ట్ అధికారులు షాద్ నగర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవీందర్, బీట్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఎల్కిచర్ల అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక అధికారి మొహమ్మద్ అబ్దుల్ అజీజ్, ఆమన్ గల్ కు చెందిన అధికారి రాఘవేందర్ తదితరులు బాలాజీ టౌన్షిప్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. ఇక్కడ లభించిన జాడల ఆధారంగా సీసీటీవీ పుటేజుల ఆధారంగా అడవి పిల్లి తో పాటు, హైనా ఆనవాళ్లు కనిపించాయని పేర్కొన్నారు. అయితే చిరుత పులి కాదని అది మాత్రం హైనా అని తెలిపారు. ప్రస్తుతం కాలనీవాసులకు ఇప్పుడేం ప్రమాదం లేదని దాన్ని జాడలు కనుక్కొని చర్యలు చేపడతామని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలు నాయక్ తదితరులు అధికారులతో మాట్లాడారు

# కంటి చూపు పోయిన విద్యార్థికి తిరిగి చూపు వచ్చేందుకు ట్రీట్ మెంట్ కోసం 10లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జగ్గారెడ్డి దంపతులు

- చికిత్స విజయవంతంగా పూర్తయి కంటి చూపు రావాలని ఆకాంక్షించిన జగ్గారెడ్డి దంపతులు







**సంగారెడ్డి సెప్టెంబర్ 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి ఇలాంటి పేషెంట్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి.. వైద్య సహాయం అందేలా భవిష్యత్ లో చూస్తానన్న జగ్గారెడ్డి కర్ణాటకకు చెందిన కిషన్ పవార్, శాంతాబాయి దంపతులు 15 సంవత్సరాల క్రితం కందికి వచ్చి స్థిరపడ్డారు.వారి చిన్న కుమారుడు సంపూరన్ నాయక్ ఏడాది క్రితం బైక్ మీద నుంచి పడడంతో తలకు గాయాలయ్యాయి.కంటి నుంచి బ్రెయిన్ కు వెళ్లే నరం వీక్ అవడం వల్ల చూపు కోల్పోయిన పరిస్థితి. ఒక నెల రోజులు కోమాలోకి వెళ్లిన సంపూరన్ నాయక్ఆప్టిక్ హైడ్రోపి అనే వ్యాధికి చికిత్స కోసం ఇప్పటి వరకు రూ. 5లక్షలు ఖర్చు పెట్టిన తల్లిదండ్రులుకంటి చూపు తిరిగి రావాలంటే.. ఇంకా రెండు ప్రధాన చికిత్సలు చేయాలని సూచించిన డాక్టర్లు. చికిత్స చేసేందుకు ఎనిమిది లక్షల రూపాయలు అవసరం అవుతాయని సూచించిన డాక్టర్లుఆక్యు పంక్చర్, స్టెమ్ సెల్ రిజనరేషన్ ఒకేసారి చేస్తే కంటి చూపు తిరిగి వస్తుందని స్పష్టం చేసిన డాక్టర్లుఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ కుమారుడికి చికిత్స చేయించలేక అవస్థ పడుతున్న తల్లిదండ్రులుఇదే విషయాన్ని జగ్గారెడ్డి వద్దకు వచ్చి ఆవేదనతో చెప్పుకొచ్చిన సంపూరన్,అతడి తల్లిదండ్రులుబీకాం చదువుతున్న సంపూరన్ దయనీయ పరిస్థితిని చూసి చలించిపోయిన జగ్గారెడ్డి దంపతులుఅతడికి చూపు వచ్చేందుకు అవసరమైన చికిత్సలు వెంటనే అందించేందుకు దాతృత్వం చాటుకున్న జగ్గారెడ్డి దంపతులుచికిత్సల కోసం రూ. 10 లక్షలు అందించిన జగ్గారెడ్డి దంపతులుసంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి అనారోగ్యం బారిన పడిన వాళ్లకు తన వంతుగా సహాయం చేస్తూనే, ప్రభుత్వ పరంగాను సాయి మందేలా కృషి చేస్తున్నానని వివరించిన జగ్గారెడ్డిసంగారెడ్డి నియోజకవర్గంలో క్యాన్సర్ బాధితులకు అండగా ఉంటున్నామంటూ ఈ సందర్భంగా వివరించిన జగ్గారెడ్డి

# రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్లో బుధవారం హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను టి పి సి సి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతురాలి భర్త రాకేష్ అగర్వాల్ ను పోలీసులను సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- అధికారులు.. కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలి..
- పనుల్లో నాణ్యత లోపిస్తే అధికారులు..ఏజెన్సీలపై కఠిన చర్యలు.
- ప్రజలకు జవాబుదారీగా పని చేయండి..
- నిరంతర పర్యవేక్షణతో సమగ్ర ఫలితాలు..
- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం



**పటాన్చెరు సెప్టెంబర్ 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన లక్ష్యం లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో భారతి నగర్, పటాన్చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు డివిజన్లో పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ప్రధానంగా సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రహరీ గోడలు, స్మశాన వాటికలో అభివృద్ధి పనులు, సామాజిక ఫంక్షన్ హాళ్లు, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండాఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ.. పలు అభివృద్ధి పనుల్లో వేగం మందగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయం చేసుకుంటేనే సత్ఫలితాలు సాధిస్తామని సూచించారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తిచేస్తేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియాలంటే నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. నిధుల విడుదల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వంతో చర్చించి వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు..అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని.. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టకపోతే సంబంధిత ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు అధికారులు సైతం కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికలు అందిస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈలు శివకుమార్, ఫైజన్, దివ్య తేజ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు..

# పేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే
- సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ






**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం మండలంలో పర్యటించి పలువురికి ప్రభుత్వం తరపున మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి అందజేశారు. ఈ క్రమంలో మండలంలోని బచ్చువారిగూడెం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఊట్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్కు గురై మరణించిన కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కు అందజేశారు. మండల కేంద్రంలోని అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి రూ.13.81 కోట్లతో మండల వ్యాప్తంగా నిర్మించనున్న బీటీ రోడ్ల పనుల వివరాలు తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో గల పసుపులేటి నాగేశ్వరమ్మకి అత్యవసర సర్జరీ నిమిత్తం రూ.1.50లక్షల ఎల్ఓసి చెక్కును అందజేశారు. నారంవారిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న టాయిలెట్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అచ్యుతాపురం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ గోడకు కూడా శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం నాయకులు జూపల్లి రమేష్, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాలో 8 మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం

**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** సింగూర్ ఆనకట్ట వద్ద ఉన్న 100 MLD బుస్సారెడ్డిపల్లి నీటి శుద్ధి కర్మాగారంలో మరమ్మత్తు మరియు నిర్వహణ పనులు జరుగుతున్నాయి. దీనివల్ల 12-09-2025 తేదీన జిల్లాలోని 241 గ్రామాలు మరియు 8 మున్సిపాలిటీలకు తాత్కాలికంగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయబడుతుంది. **ప్రభావిత మండలాలు:** 1)సదాశివపేట 2)కొండాపూర్ 3)కంది 4)పటాన్ చెరువు 5)జహీరాబాద్ 6)మొగుడంపల్లి 7)కోహీర్ 8)మునిపల్లి **నీటి సరఫరా నిలిపివేయబడనున్న మున్సిపాలిటీలు:** 1)జహీరాబాద్2)కోహీర్3) సదాశివపేట 4) సంగారెడ్డి5) ఇస్నాపూర్6) తెల్లాపూర్7) ఇంద్రేశం8)అమీన్పూర్ఈ కారణంగా సంబంధిత ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని, అవసరమైన నీటి నిల్వలు ముందుగానే చేసుకోవలసిందిగా మిషన్ భగీరథ ఉన్నతాధికారులు కోరుతున్నారు.

# సాదా బైనామాలకు మోక్షం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాదా బైనామాలకు మోక్షం లభించిందని ఇది ఎంతోమందికి ఊరట చెందే అంశం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశం సందర్భంగా సాదాభాయి నామాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక పరిష్కారం మార్గం చూపిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా 9 లక్షల దరఖాస్తులు పరిష్కారం కానున్నాయని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. 2020 నాటికి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాల అంశంతో ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు..

# హలో శుభోదయం నిర్వహించిన ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి ( అశ్వారావుపేట):** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలో గురువారం ఉదయం హలోశుభోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నాచారం, సీతారాంపురం గ్రామపంచాయతీలలో హలో శుభోదయం కార్యక్రమం నిర్వహించిన జారె గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వ్యక్తిగత గ్రామాభివృద్ధి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తనని సంప్రదించాలని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. నాచారం గ్రామంలో యరగొర్ల రాఘవులు-నాగరత్నంల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మంచినీటి ట్యాంకర్ ను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా దానిని ప్రారంభించి వారి కుటుంబాన్ని అభినందించారు. సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మండల పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జల్లిపల్లి కిషోర్, యరగొర్ల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఐదుగురిని అదుపులో తీసుకున్న పోలీసులు**

**రూ. 1.64 లక్షల రూపాయలు స్వాధీనం**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. మూడుముక్కలాట ఆడుతూ బెట్టింగ్ కు పాల్పడిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. 1,64 వేల రూపాయలతో పాటు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ విజయకుమార్ తెలిపారు. పట్టణంలోని అయ్యప్ప కాలనీలో మురళి ఇంట్లో పేకాట ఆడుతున్న పట్టణానికి చెందిన వీరేష్ చౌదరిగూడ కు చెందిన పంది లింగం ఎండి దస్తగిరి కందివనం గ్రామానికి చెందిన లక్ష్మణ్ మరొకరు పేకాట ఆడుతూ పట్టుబడ్డట్టు సిఐ విజయ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు

# అమీన్పూర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

- పెండింగ్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన.., ప్రతి ధరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలి
- డైల్ 100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలి
- ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలి
- ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మోసాల గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- నేరాల నియంత్రణ, నేర చేదనలో ఉపయోగపడే సిసికెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి: ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్





**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 11 తెలుగు వెలుగు ప్రతినిధి:** అమీన్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల మెయింటెనెన్స్ ను పరిశీలించారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డును తనిఖీ చేస్తూ.., లాంగ్ పెండింగ్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సూచించారు. అధిక ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లు గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది ప్రతిఒక్కరూ అన్ని వర్టికల్ విభాగాలలో ప్రావీణ్యత కలిగి ఉండాలని, ఎవరికి కేటాయించిన పనిని వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే వర్టికల్ విభాగంలో ముందుకు వెళ్లగళం అని అన్నారు. సిటిజన్స్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారికి కనిపించే విధంగా ఉంచాలని అన్నారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని వారిసమస్యను ఓపికగా విని సత్వర న్యాయానికి కృషి చేయాలని సూచించడం జరిగింది. యువత అత్యాశతో ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళు పన్నిన వలలో చిక్కి డబ్బుతో పాటు తనువుచాలిస్తున్నారని, సైబర్ నేరాలు జిల్లాలో అధికంగా పటాన్ చెర్వు, అమీన్పూర్ ప్రాంతాలలో జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగుల తాకిడి, స్కూల్స్, కళాశాల బస్సుల వలన అధిక ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, దీనిని అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించడం జరిగింది. నేరాల నియంత్రణలో, జరిగిన నేరాలను చేదించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చూడాలని అన్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ , షాప్స్, పెట్రోల్ పంపులు లలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునేవిధంగా చూడాలన్నారు. ఈ విజిటింగ్ లో పటాన్ చెర్వ్ డీఎస్పీ ప్రభాకర్, అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# దోపిడీ వ్యవస్థ తప్ప మరొకటి లేదు

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**ఫిర్యాదులు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు**

**పాలకులారా, నాయకులారా ఇకనైనా మారండి**

**రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై తీవ్ర అభ్యంతరం**

**భవిష్యత్తు తరాలకు భూములు కొంటే ఎలా..**

**నేపాల్కు పట్టిన గతే భవిష్యత్తులో మనకు పడుతుంది**



తెలంగాణ రాష్ట్రంలో ఎందరో మహానుభావులు సాయుధ పోరాటమే సరైన పంథాగా ఎంచుకొని భూమికోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం వినోదభావే లాంటి మహానుభావులు భూదాన ఉద్యమాలు నిర్వహించిన తెలంగాణ గడ్డపై ఇప్పుడు విచ్చలవిడిగా విశృంకళంగా భవిష్యత్తు తరాలకు భూమి లేకుండా చేస్తున్న బడా బాబుల నిర్వాకంపై షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మండిపడ్డారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజాసంపద నిర్వీర్యమైందన్నారు. భూదాన ఉద్యమం సందర్భంగా ఆనాడు జరిగిన మహా ఉద్యమం నేడు లక్ష్యం నీరుగారి పోతుందని ఎన్నో భూములు అధికారుల పాలకుల దాహంతో మాయమైపోతున్నాయని అన్నారు. భవిష్యత్తు తరాల కోసం భూములను మొత్తం వ్యాపారమయంగా చేస్తే రాబోయే తరాలకు ఏం మిగులుతుందని అదేవిధంగా ప్రతి భూమిని ఇంటి స్థలంగా మార్చితే పచ్చని నేలల్లో పంటలు ఎలా పండుతాయని బక్కని ప్రశ్నించారు. లక్ష్యం కోసం ఏర్పాటుచేసిన భూదాన ఉద్యమ భూములు అసైన్డ్ భూములు ఇతరత్రా ప్రజా భూముల విషయంలో కూడా అధికారులు పాలకులు నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో వాటి రూపురేఖలు మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వినోభ బావే, బూరుగుల రామకృష్ణారావు, లంకాల నారాయణరెడ్డి ఎదిర రామచంద్రారెడ్డి ఇలాంటివారు భూదాన ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించారని 10,000 ఎకరాలను సముపార్జించి వాటిని నిరుపేదలకు పంచారని అలా పంచిన భూముల్లో భూదాన్ పోచంపల్లి గ్రామం ఆ పేరుపై వెలసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గత పాలకుల నిర్లక్ష్యంతో ధరణి పేరిట ఎన్నో భూములకు రెక్కలు వచ్చి విచ్చలవిడిగా ఇతరులకు దారాదత్తమయ్యాయని చెప్పారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తారని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ మాయలో కూడా నేడు పచ్చని పొలాలు కాంక్రీట్ జంగల్ గా మారుతున్నాయని రాబోయే తరాలకు పర్యావరణం పంటలు ఏమవుతాయని ప్రశ్నించారు. పర్యావరణ విధ్వంసం పై ప్రశ్నించకుండా మౌనం వహిస్తే వినాశనం తప్పదని బక్కని నరసింహులు హెచ్చరించారు. నేపాల్ కు పట్టిన గతే మన రాష్ట్రానికి పట్టిన ఆశ్చర్యపోనవసరం లేదని అన్నారు. భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలే ఎదురు తిరిగే అవకాశాలు లేకపోలేదని ప్రజాస్వామ్యంలో ప్రకంపనలు రాక తప్పవని నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్ లాంటి దేశాలు ఏమయ్యాయో గ్రహించాలని హితవు పలికారు. **అడ్డగోలు సంపాదన వద్దు..** బతకడానికి డబ్బులు సంపాదించుకుంటే చాలని వందల వేల ఎకరాలు సంపాదించి ప్రభుత్వ నిబంధనలకు పర్యావరణానికి విరుద్ధంగా వ్యవహరించవద్దని బక్కని నరసింహులు కోరారు. అడ్డగోలు సంపాదన మోజులో పడి భవిష్యత్తు తరాలను నాశనం చేయొద్దని ఆయన కోరారు. సంపాదనకు హద్దు లేకుండా చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అగరగామిగా ఉండాలని ప్రయత్నిస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తూ పచ్చని నేలల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న పాపం ఊరికే పోదని ప్రకృతి అనేది ఒకటి ఉంటుందని అన్నారు. మన కుటుంబాలకు అవసరమైనంత మాత్రమే సంపాదించడం ధర్మం అని కొంతకన్నా ఎక్కువ సంపాదిస్తే అది అధర్మమవుతుందని దానివల్ల వినాశనం తప్పదని బక్కని నరసింహులు ఆధ్యాత్మిక ధోరణితో హెచ్చరించారు. తనది విమర్శ కాదని విజ్ఞప్తి అని మీడియా ముందు కోరారు. ఈ సృష్టిలో భగవంతుడు భూమిని ఎవరికి అమ్మలేదని అది ప్రకృతి సంపదని దానిని నాటి తరాల నుండి నేటి వరకు మానవుడు అక్రమంగా తమ పేర్లపై కబ్జాలు చేస్తూ వస్తున్నాడని బక్కని చెప్పడం విశేషం. ప్రకృతి సంపద ఎప్పటికీ మానవుడి పరం కాలేదని వినాశకాలే విపరీత బుద్ధి అని ఈ సందర్భంగా బక్కని చెప్పుకొచ్చారు. ఈ మీడియా సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అనుమారీ వెంకటయ్య, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# అసెంబ్లీ ప్రగతికి అభివృద్ధి నిధుల విడుదల..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన..**

**పట్టణంలోని నాలుగు పార్కులకు రూ.4 కోట్లు మంజూరు**

**ఆయా మండలాల్లో తండాలకు 2.20 కోట్లు..**

**పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు..**

**జహంగీర్ పీర్ దర్గా, తండాలలో రోడ్లు..**

**భవిష్యత్ కార్యాచరణకు సంసిద్ధం**



షాద్ నగర్ నియోజకవర్గంలో ఆయా రోడ్ల అభివృద్ధి పనుల కోసం రూ. 2.20 కోట్ల నిధులు, అదేవిధంగా పట్టణంలోని 4 పార్కులకు నాలుగు కోట్ల రూపాయలు మంజూరైనట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్ నగర్ పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. ఇందులో ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఈ నిధుల లో రూ. 40 లక్షలు అభివృద్ధి పనుల కోసం ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా నందిగామలో పాఠశాల అభివృద్ధితోపాటు మరికొన్ని అభివృద్ధి పనులు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కంసాన్ పల్లి పరిధిలో ఉన్న తాండాలలో బీటీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గాలో బస్టాండ్ తో పాటు బైపాస్ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. చేగురు తండాలో అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. **పార్కుల కోసం అదనంగా రూ.4 కోట్లు..** షాద్ నగర్ పురపాలిక పరిధిలో 4 పార్కుల నిర్మాణం నిమిత్తం అదనంగా రూ. 4 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. పట్టణంలోని 7, 9 వార్డులలో ఒక్కొక్కటి చొప్పున, పదవ వార్డులో రెండు పార్కులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పార్కులలో వాటర్ ట్యాంకుల నిర్మాణం, పిల్లలకు ఆట వస్తువుల ఏర్పాటు, పచ్చదనాన్ని పంచే చెట్లతో పార్కులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పూర్తిస్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కే చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, వీరేశం, హరినాథ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నరసింహ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, గిరిజన నేత రఘునాయక్, ముబారక్ అలీ ఖాన్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి....

**స్టీల్ వ్యాపారి రాకేష్ అగ్ర వాల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లిలో స్టీల్ వ్యాపారి రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. స్టీల్ వ్యాపారి రాకేష్ భార్యను దారుణంగా హత్య చేసిన ఇద్దరు పనివాళ్ళు ను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలం అయిందనికూకట్ పల్లి లో తరచూ హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చిన్నపిల్ల సహస్ర హత్యకేసు, కే.పి.హెచ్.బి లో వృద్ధ దంపతులను కట్టేసి డబ్బులు ఎత్తుకెళ్లారు అని గుర్తు చేశారు. హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పోలీసు శాఖ పై దృష్టిసారించట్లేదని అన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతలు పై దృష్టి పెట్టాలని తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తమిళనాడులో ఫ్యాక్టరీ నిర్మాణానికి సన్నాహాలు

**సిఎం స్టాలిన్ పిలుపుతో పరిశ్రమ స్థాపన: ప్రముఖ పారిశ్రామికవేత్త సత్తి శ్రీనివాసరెడ్డి**




**తెలుగు -వెలుగు, తూ.గోజిల్లా ప్రతినిధి (అనపర్తి):** అనపర్తి మండలం పొలమూరు కి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ వెంకటేశ్వర హైజనిక్ ఫుడ్స్ అధినేత సత్తి శ్రీనివాసరెడ్డి తమ పరిశ్రమల విస్తరణలో భాగంగా తమిళనాడు రాష్టంలో పరిశ్రమ నెలకొల్పనున్నట్టు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం అరక్కోణం దగ్గర స్టూవార్ట్,హామ్లిన్ కార్బన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం హోసూర్ లో జరిగిన తమిళనాడు రైజింగ్ కార్యక్రమంలో ఒప్పందం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. తమిళనాడులో పరిశ్రమలు స్థాపనకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఎమ్ కె స్టాలిన్ పిలుపు మేరకు అక్కడ ప్రభుత్వం తో ఒప్పందం కుదిరినట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి,రైస్ మిల్లర్లు,ఇంకా పలువురు ప్రముఖులు శ్రీనివాసరెడ్డి కి అభినందనలు తెలిపారు

### విదేశాలకు వెళ్తున్న జనంపల్లి పురేందర్ రెడ్డిని అభినందించిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీని రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి విదేశాలకు వెళ్తున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పురంధర్ రెడ్డిని విదేశీ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా క్షేమంగా వెళ్లి రావలసిందిగా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పురంధర్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసి క్షేమంగా వెళ్లి రావలసిందిగా మనస్ఫూర్తిగా అభినందించారు. ఎమ్మెల్యే సన్మానించడం అభిన ందించడం నాకు చాలా సంతోషంగా ఉంది ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు నా మిత్రులకు బంధువులకు ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైందని ఆరోపిస్తూ కూకట్పల్లి జేఎన్టీయూ వద్ద బిఆర్ఎస్వి ఆందోళన...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బి.ఆర్.ఎస్.వి శాంతియుత నిరసనలో భాగంగా జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు దగర నిరుద్యోగ విద్యార్థులతో కలిసి ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న కేపిహెచ్బి పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి అశ్వంత్ కుమార్ మాట్లాడతూప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు గ్రూప్ -1పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. అలాగే జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలనీ గ్రూప్ -1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి అన్నారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలన్నారు.గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టి జి పి ఎస్ సి చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలనీలేనియడల ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదు అని హెచ్చరించారు. గ్రూప్ -1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బి ఆర్ ఎస్ వి పోరాటం చేయక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని యశ్వంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు . అఖిల్, కళ్యాణ్, రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ, దుర్గ, అక్షయ, రమణ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.


# పబ్లిక్ సర్వీస్ కమిషన్ వైఫల్యం పై జేఎన్టీయూ వద్ద నిరుద్యోగ యువకులు బిఆర్ఎస్వి నేతల ఆందోళన...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్.వి శాంతియుత నిరసనలో భాగంగా జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు వద్ద నిరుద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారూ. ఈ సందర్భంగా నిరసనకారులను కేపీహెచ్బీ పోలీసులు అదుపులోకి తీసుకొని పూచికత్తుపై వదిలివేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు బి ఆర్ ఎస్ వి నాయకులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి అన్నారు.గ్రూప్ -1 పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలనీ,హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలనీ డిమాండ్ చేశారు.గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టి జి టి ఎస్ సి చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు, యశ్వంత్ కుమార్, అఖిల్, కళ్యాణ్ , యమలవలస రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ, దుర్గ అక్షయ, రమణ, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల ఆవేదన: మరిపెడ సిడిపిఓకి వినతిపత్రం

**మరిపెడ సెప్టెంబర్11:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని చిన్నగూడూరు ఐ సి డీ ఎస్ సూపర్వైజర్ పై తప్పుడు ఆరోపణలు చేసి సహచర అంగన్వాడీ టీచర్ల సంతకాలు ఫోర్జరీ చేసిన విషయం తెలిసి అవి మా సంతకాలు కావని అసలు టీచర్లు సి డి పోకి వినతి పత్రం గురువారం ఇచ్చారు. చిన్నగూడురు డాక్టర్ సూపర్వైజర్ పై స్థానిక ఎస్సీ కాలనీ అంగన్వాడీ టీచర్ కవిత 25 మంది అంగన్వాడీల సంతకాలు ఫోర్జరీ చేసిందని ఆమె సూపర్వైజర్ పై చేసిన ఆరోపణలు తమకు సంబంధం లేదని ఆరోపిస్తూ కొందరు టీచర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మరిపెడ ఐసిడిఎస్ అధికారికి పిర్యాదు చేశారు దళిత సూపర్వైజర్ శ్రీలత బాధ్యతలు చేపట్టాక అంగన్వాడీ సెంటర్లు బలోపేతమై బాగా నడుస్తున్నట్లు తెలిపారు. సూపర్వైజర్ పై కుల వివక్ష తో అవమానకరంగా, హేళనగా మాట్లాడుతూ కించపరిచి ఆమెను కవిత అండ్ కో ఇబ్బంది పెడుతున్నట్లు సీడీపీఓ కు వివరించారు నకిలీ సంతకాలు చేసిన చిన్నగూడురు ఎస్సీ కాలనీ అంగన్వాడీ టీచర్ కవితపై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .



# అపస్మారక స్థితిలో ఉన్న నిరాశ్రయుణ్ణి ఆదుకున్న ప్రభుత్వ ఉద్యోగి...

**● ప్రయాణ ఖర్చులు ఇచ్చి సొంత ఊరికి పంపించి ఉదారతను చాటుకున్న కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్...**






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి మున్సిపల్ సర్కిల్ నిజాంపేట రోడ్ లో ఫుట్పాత్ పై అపస్మారక స్థితిలో పడి ఉన్న మహేష్ అనే వ్యక్తిని గత మంగళవారం రోజున స్థానికులు కూకట్ పల్లి సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భోగేశ్వర్లు సర్ కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కూకట్ పల్లి సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ వి ఆర్ కె పాపన్నగౌడ్ అతని వివరాలు సేకరించగా అతను ఒక విపత్కర పరిస్థితుల కారణంగా గత మూడు నెలల కింద హన్మకొండ నుండి హైదరాబాద్ కు వచ్చినట్లు తెలుసుకున్నారు. దాదాపు 55 సంవత్సరాల మహేష్ స్వస్థలం హనుమకొండ అతనికి వెనుక ముందు ఎవరూ లేరనీ అన్నయ్య కూతురు దగ్గర ఉంటున్నట్టు తెలుసుకున్నారు. ఎటు వెళ్లాలో నాకు ఏమీ తెలుస్తలేదనీ నన్ను ఎవరు ఆదుకుంటలేరనీ నా స్వస్థలానికి పంపిస్తే నేను వెళ్ళిపోతాన మీ మహేష్ చెప్పగా ప్రాజెక్ట్ ఆఫీసర్ భోగేశ్వరులు సూచనల మేరకు కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్ గురువారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ నుండి హనుమకొండ బస్సు టికెట్ తీసి మహేష్ ని ఊరికి పంపి తన ఉదారతను చాటుకున్నాడు.

# యూరియా సరఫరాకు సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాద్ జిల్లా,మరిపెడ సెప్టెంబర్ 11:** మండలం గురువారం మరిపెడ మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్ రెడ్డి, ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ క్రిష్ణవేణి, ఏవో వీరాసింగ్, తదితరులతో కలిసి సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న యూరియా కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాకు సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుటకు పకడ్బందీ చర్యలు తీసుకొని ప్రతి ఒక రైతుకు యూనియన్ అందించడం జరుగుతుందని మరిపెడ క్లస్టర్ కు సంబంధించి రైతుల వివరాలు సేకరించి అందుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేస్తున్నామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈరోజు అబ్బాయి పాలెం, తాళ్ల ఊకళ్ళు, ఇంకం పహాడ్, ఎల్లంపేట, ఉల్లేపల్లి, తదితర గ్రామాల సొసైటీలకు పంపిణీ చేయడం జరిగిందని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని యూరియా కావలసినంత ప్రభుత్వము నుండి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రైతుల వివరాల ఆధారంగా వ్యవసాయ శాఖ అధికారులు సహకార శాఖ అధికారులు పకడ్బందీ ప్రణాళికలతో ప్రతి ఒక రైతుకు యూరియా అందెందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్నారు. రోజువారి వచ్చే యూరియా వివరాలు సమాచారం రైతులకు అందిస్తూ ఎలాంటి ఇబ్బందికర పరిస్తితులు లేకుండా చర్యలు తీసుకున్నాం జరుగుతుందని, కేంద్రాలలో త్రాగునీరు టెంటు చైర్స్ సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు, యూరియా తీసుకుంటున్న రైతు యొక్క అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

**● మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్ 11:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారి కె.వి పవన్ కుమార్ కథనం ప్రకారం పదో తారీకున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ०84926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసి ఐ డి ఓ సి లోని సిబ్బందికి వాట్సప్ మెసేజ్ లు చేసినారని, ఈ చర్య వలన జిల్లా పరిపాలనా విధానానికి ఇబ్బందికరంగా ఉంటుందని, ०84926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.వి పవన్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది.

# ఈ నెల 23న స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ

**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్ 11:**మరిపెడ మండలం, పురుషోత్తమైగూడెం గ్రామంలో ప్రముఖ నాయకుడు నూకల నరేష్ రెడ్డి ఈ నెల 23 తారీకు న (మంగళవారం) ఉదయం 10:45 గంటలకు విగ్రహ ఆవిష్కరణకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, హెచ్ఆర్సీ మాజీ చైర్మన్ ఆర్. సురేందర్ రెడ్డి విచ్చేసి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రాన్ని నూకల నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులు సహోదరుడు ఎన్.వి.ఆర్.ఎన్. రెడ్డి, కుమారులు నూకల అనిరుధ్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి, హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రనాయక్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు.ఈ సందర్భంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ "నరేష్ రెడ్డి తన జీవితం మొత్తం ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు. ఆయన పేరు ఎప్పటికీ స్మరణీయంగా ఉంటుంది. ఆయనను స్మరించుకుని ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయులుగా అనిల్ కుమార్‌కు అవార్డ్

**మహబూబాబాద్ జిల్లా,కురవి సెప్టెంబర్ 11:** మండలంలో ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గా పిడి పి.అనిల్ కుమార్ అవార్డు పొందడం జరిగింది.2024-25 సంవత్సరానికి నేషనల్ లెవెల్ కు 23 మందిని జాతీయస్థాయి క్రీడల్లో గిరిజన పాఠశాల బాలికలను ప్రతిభ కనబరిచిల తీర్చిదిద్దడతో అవార్డు పొందారు.వారి ప్రతిభను గుర్తించి మండల ఎం.ఈ.ఓ బాలాజీ,పాఠశాల హెచ్ఎం బి.బాబు హెచ్.డబ్ల్యు.ఓ.సునీత,ఉపాధ్యాయ బృందం,నాలుగో తరగతి ఉద్యోగులు అభినందించి శాలువతో సత్కరించారు.

# 13న మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమం

**అదనపు కలెక్టర్ రెవిన్యూ జె శ్రీనివాస్, లోకల్ బాడీస్, నారాయణ అమిత్**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11:**ఇటీవల కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృశ్య నల్గొండ జిల్లా కలెక్టరేట్ నందు అదనపు కలెక్టర్ (రెవెన్యూ),అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంయుక్తంగా ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి, 13.09.2025 (శనివారం) నాడు ఉదయం గం 7.00 లకు మున్సిపల్ పార్క్, నల్గొండ లో జరగబోయే పప్స్ అడాప్షన్ కార్యక్రమం గురించి వివరించారుఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం జంతువుల పట్ల కరుణాభావాన్ని పెంపొందించడం, అలాగే పెంపుడు జంతువులను కొనుగోలు చేయకుండా అనాథ కుక్క పిల్లలను దత్తత తీసుకోవడం యొక్క ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సమస్త పౌరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికులు హాజరై, తమ సహకారం అందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు

# రైతులకు యూరియా త్వరితగతన అందించేలా చర్యలు చేపట్టండి

**- పిఎసిఏసి చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి**

**మరిపెడ సెప్టెంబర్ 11:**మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి అన్నారు ఆయన గురువారం మరిపెడ మండలం ప్రాథమిక సహకార కేంద్ర ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులెవ్వరు ఇబ్బంది పడకూడదు అని దానికి సంబంధించినటువంటి చర్యలను అధికారులు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు సొసైటీ ద్వారా రైతుల అందిస్తున్న యూరియా పరిమాణాన్ని పరిశీలించారు యూరియా సరఫర పంపిణీ కోసం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు ప్రతి ఒక్క రైతుకి యూనియన్ దించడం జరుగుతుంది అన్నారు మరిపెడ క్లస్టర్ కు సంబంధించినటువంటి రైతుల వివరాలను సేకరించి అందుకు అనుకూలంగా యూరియాని పంపిణీ చేస్తున్న అన్నారు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు ఇబ్బంది పడాల్సిన పని లేదు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్ రెడ్డి ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ తహసిల్దార్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఉపాధికి సహకారం అందిస్తా..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**సయ్యద్ ఆలియా సుల్తాన ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం.**

**షాద్ నగర్,సెప్టెంబర్ 11:** మహిళలు ఉపాధి దిశగా నిల తొక్కుకునేందుకు కావలసిన సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సయ్యద్ ఆలియా సుల్తానఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి కోర్సులలో శిక్షణ అందిస్తున్నారు. నేడు అంజుమన్ ఫంక్షన్ హాల్ లో నిర్వాహకురాలు ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో 300 మంది మహిళలు మహిళలకు వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ విచ్చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అక్కడ మైనారిటీ మహిళలకు బీద మరియు పేద మహిళలకు కుట్టు శిక్షణ మరియు బ్యూటీ పార్లర్ కోర్సులలో 60 రోజులు శిక్షణ కొరకు కావలసిన సౌకర్యాలతో పాటు ట్రైనింగ్ సామాగ్రి టీచర్స్ శాలరీ తను తన తరఫున మహిళా మణులకు అందిస్తానని హామీ ఇచ్చారు. దానితోపాటు అంజుమన్ ఫంక్షన్ హాల్ కమిటీ సభ్యులందరూ కలిసి అంజుమన్ ఫంక్షన్ హాల్ ను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు. ఇందులో ఎంఐఎం నేత గౌస్, మహమ్మద్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహిళలు పాల్గొన్నారు.


తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం, 12 సెప్టెంబర్ 2025



# ఒక్కరోజు వానకే పొంగి పొరిన వాగులు వంకలు

**- తుగ్గలిలో విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి**





**పత్తికొండ సెప్టెంబర్ 11:-** బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం తెల్లవారుజాము వరకు ఒక్కరోజే కురిసిన వానలకు నియోజకవర్గంలోని వాగులు వంగలు ఉప్పొంగి పరాయి. పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామం వద్ద హంద్రి వగకు భారీగా వరద నీరు చేరడంతో రాకపోకలు స్తంభించాయి. ఈ సందర్భంగా పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. నిన్న ఈ రోజు కురిసే భారీ వర్షాల కారణంగా వరద నీరు వాగులు వంకలు పొంగి పొర్లుతు న్న కారణంగా వాహనదారులు, మరియు ప్రజలు వాగులు వంకలు ఉన్న ప్రాంతములో అప్రమత్తంగా ఉండలన్నారు. మరియు చిన్న పిల్లలు మరియు పెద్దలు మీ ఇంటి బయట ప్రాంతములో కరెంట్ స్థంబాలను, మరియు వేలాడుతూ ఉన్న కరెంట్ వైర్లను ముట్టరాదన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న రెండు రోజులలో అధిక వర్ష పాతం సూచన కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండలని, మరియు ఏమైనా సమస్య ఉన్న రెవెన్యూ విభాగపు అధికారి కార్యాలయము హెల్ప్ లైన్ 8520796952 కు చరవాణి ధ్వారా సమాచారము అందించాలని కోరారు.

# వేంపల్లె పంచాయతీ ఈఓగా బాధ్యతలు స్వీకరించిన నాగభూషణ రెడ్డి



**వేంపల్లి సెప్టెంబర్ 11:-** వేంపల్లె మేజర్ పంచాయతీ ఈఓగా ఏమిరెడ్డి నాగభూషణ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) రాజ్యలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు,వార్డు మెంబర్లు, అన్ని పార్టీల నాయకులు, గ్రామ ప్రజల సహకారంతో స్వచ్ఛ వేంపల్లె తన లక్ష్యమని ఆయన తెలిపారు. త్రాగునీరు, పారిశుద్ధ్య సమస్యలే తన ప్రధాన లక్ష్యమన్నారు. వేంపల్లె పంచాయతీ ఆదాయం పెంపునకు తన వంతు కృషి చేస్తానన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న సీనియర్ మహిళా మణులు

**- ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరిక**



**ఓబులవారిపల్లి / రైల్వే కోడూరు సెప్టెంబర్ 11 :-** రోజురోజుకు టిడిపి ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్లు అటు జూనియర్లు తేడా లేకుండా పల్లె పల్లెల్లోనూ ఆయన సమక్షంలో టిడిపి పార్టీలో చేరి టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారు గురువారం రైల్వే కోడూరు పట్టణానికి చెందిన బుజ్జమ్మ మరికొంతమంది మహిళలు సీనియర్లు టిడిపిలో చేరి ఆయన చేతులు మీదుగా టిడిపి కండువాన్ కప్పుకున్నారు అండగా ఉంటాం అధైర్య పడవద్దు భరోసా ఇచ్చారు టిడిపి పార్టీ ఎల్లవేళలా మీకు అండదండలు అందిస్తుందని పార్టీ మిమ్మల గుర్తించి మంచి స్థానానికి తీసుకెళుందని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు కోటమి నాయకులు శకుమాల మల్లికార్జున్ రెడ్డి నవీన్ రెడ్డి ప్రవీణ్ చంద్ర పాల్గొన్నారు

# పరిహారంలో దళితులకు న్యాయం చేయాలి

- రెవెన్యూ కార్యాలయం వద్ద దళితులు ధర్నా
- పరిహారంలో దళితులకు అన్యాయం జరగదు తాహసిల్దారు



**వేంపల్లె సెప్టెంబర్ 11:-**జాతీయ 440 రహదారిలో ఇంటి స్థలాలు కోల్పోయే దళితులకు నష్ట పరిహారంలో న్యాయం చేయాలని దళిత మహిళలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద దళిత మహిళలు జాతీయ రహదారిలో ఇంటి స్థలాలు కోల్పోయే బాధితులకు పరిహారం అందజేయాలని ధర్నా నిర్వహించారు. అలాగే తాహసిల్దారు హరినాథ్ రెడ్డికి కబ్జాదారుల నుండి కాపాడి రహదారి పనుల్లో ఇంటి స్థలాలు కోల్పోయే దళితులకు నష్ట పరిహారం మంజూరు అయ్యేలాగ చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న దళితులు వేంపల్లె గ్రామ పోలంలోని 164, 165 సర్వే నెంబర్లులో 92 మందికి ఒక్కొక్కరికి 5 సెంట్లు చోప్పున ఇంటి స్థలం కలిగి ఉన్నట్లు దళితులు తాహసిల్దారు దృష్టికి తెచ్చారు. 1997 లో ప్రభుత్వానికి చలానా కట్టి అ భూమిని ప్లాంట్లుగా విభజించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కూడ చేసుకోవడం జరిగిందని చెప్పారు. ప్లాంట్లలో కొంత మంది గృహాలు కూడ నిర్మించుకున్నట్లు చెప్పారు. అయితే దళితుల స్థలాన్ని కబ్జా చేసేందుకు గౌసియా, అమీరున్ కు చెందిన అనుచరులు ప్రయత్నాలు చేయడంతో పాటు జాతీయ రహదారి ద్వారా వచ్చే నష్ట పరిహారం రాకుండా చేస్తేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ రహదారిలో దళితులకు చెందిన ఇంటి స్థలాలు కోల్పోయే వారందరు డ్యాకుమెంట్లు కూడ అందజేసినట్లు చెప్పారు. ఏలాంటి సంబంధం లేని వ్యక్తులు పేర్లు నష్ట పరిహారంలో ప్రకటించడం జరిగిందని చెప్పారు. జాతీయ రహదారిలో ఇంటి స్థలాలు పోయే పేద దళితులమైన వారికి పరిహారం వచ్చే విధంగా చేయాలని కోరారు. దీంతో స్పందించిన తాహసిల్దారు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిలో ఇంటి స్థలాలు, భూములు కోల్పోయే వారి డ్యాకుమెంట్లును జాయింట్ కలెక్టర్ కు పంపడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం భూములు కోల్పోయే వారికి మాత్రమే నష్ట పరిహారం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో పడుతున్నట్లు చెప్పారు. ఇంటి స్థలాలు కోల్పోయే వారికి ఇంక పరిహారం పడలేదని చెప్పారు. డ్యాకుమెంట్ ఇచ్చిన వారందరికి పరిహారం వస్తుందని ఏవరూ అపోహ పడవద్దని చెప్పారు. ఒక వేళ పరిహారం పడక పోతే జాయింట్ కలెక్టర్ ను కలవచ్చు అన్నారు. వేంపల్లె రెవెన్యూ కార్యాలయం నుండి లబ్ధిదారులకు చెందిన వారి రికార్డులు అన్ని పంపడం జలిగిందని తెలిపారు. రహదారిలో ఇంటి స్థలాలు కోల్పోయే ఒక దళితునికి కూడ పరిహారంలో అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ రామాంజనమ్మ, మాజీ ఎంపిటిసి నాగన్న, దళిత నాయకుడు ఇల్లూరు పుల్లయ్యతో పాటు బాధిత మహిళాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చేయడమేనా సంపద సృష్టి

- రాజ్యసభ మాజీ ఎంపీ నరెడ్డి తులసిరెడ్డి



**పులివెందుల సెప్టెంబర్ 11:-** పులివెందుల మెడికల్ కాలేజీని ప్రైవేట్ పరం చేయడం శోచనీయం అని సంపద సృష్టి అంటే ఇదేనా అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాజ్యసభ మాజీ ఎంపీ నరెడ్డి తులసి రెడ్డి.జీ.వో. నంబర్ 590 ని రద్దు చేయాలినీ పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్ పరము చేస్తూ 9 న జీ. వో .ఆర్ .టీ.నంబర్ 590 నీ జారీ చెయ్యడం శోచనీయం, దురదృష్టకరం అని రాజ్యసభ మాజీ ఎంపీ నరెడ్డి తులసిరెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి లు ద్వజమెత్తారు.గురువారం పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద ఇందుకు నిరసగా కాంగ్రెస్ శ్రేణులు నల్ల జెండాలతో,నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమము చేపట్టి ,కళాశాల సూపర్నెంటుకు వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడైన స్వర్గీయ ఎన్టీఆర్ పూర్తి వ్యతిరేకము ,ఆయన ఆశయాలకు విరుద్ధముగా తెలుగుదేశం నాయకత్వం లోని కూటమి ప్రభుత్వంవ్యవహారించడం విడ్డూరం% అని అన్నారు.ప్రైవేట్ యాజమాన్యం ఎంబిబిఎస్ సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటుందనీ, తద్వారాప్రతిభావవంతులైన పేదవిద్యార్థులు వైద్య విద్య కు ధూరం అవుతారు అని వారు ఆవేదన వెలిబుచ్చారు.అధేవిదంగ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో కూడా రోగులకు ఉచిత వైద్యం అందధు అని వారు వాపోయారు.కాబట్టి పులివెందుల వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేస్తూ జారీ చేసిన జీ వో నంబర్ 590 ని రద్దు చేయాలనీ,ప్రభుత్వపరంగానే నిర్వాహించాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో పులివెందుల కాంగ్రెస్ నాయకులు బోనాల ఖాదర్,కల్యాణ్ రెడ్డి,నాగరాజు,చంద్రబాబు,వేంపల్లి మండల అధ్యక్షులు బీగాల.రామకృష్ణ, చక్రాయపేట మండల అధ్యక్షులు రామాంజనేయులురెడ్డి ,వేమయ్య,వేమ నాగరాజ,నరేంద్ర, బద్రీనాథ్, రాఘవయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, ఉత్తన్న, అమర్, వినయ్, ఆదిల్,నాని,శివ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 8 నెలల చిన్నారిపై తండ్రి కిరాతకం

- నీటి డ్రమ్ములో ముంచి చిన్నారిని చంపిన తండ్రి
- భార్య పై దాడి పరిస్థితి విషమం.



**దేవనకొండ సెప్టెంబర్ 11:-** మానవత్వం మరిచిన ఓ తండ్రి తన 8 నెలల చిన్నారిని నీటి డ్రమ్ములో ముంచి చంపి.. భార్య పైన సైతం విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. గురువారం కర్నూలు జిల్లా దేవనకొండలో జరిగిన ఈ సంఘటన సంచలనం రేపింది. దేవనకొండకు చెందిన చాకలి నరేష్ అనే వ్యక్తి 8 నెలల తన కన్న బిడ్డను దేవనకొండ శివారు ఎర్రచందనం తోటలో నీటి డ్రమ్ములో ముంచి చంపివేశాడు. అనంతరం భార్య శ్రావణి పై సైతం విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచాడు. విషయం తెలిసిన అతని బంధువులు,గ్రామస్తులు పొలంలో డ్రమ్ములో ఉన్న చిన్నారిని బయటకు తీసి చూడగా అప్పటికే చిన్నారి మృతి చెంది ఉన్నాడు. భార్య శ్రావణి పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలుకు మెరుగైన చికిత్స కోసం తరలించారు. నరేష్ గతంలో సైతం మొదటి భార్య హత్య కేసుల్లో నిందితుడిగా జైలు శిక్ష అనుభవించినట్లు తెలిసింది. అనుమానంతోనే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారా అని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. చిన్నారిని చంపిన అనంతరం చాకలి నరేష్ పత్తికొండ పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు తెలిసింది. దేవనకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ప్రమోషన్‌తో బదిలీపై వెళ్తున్న వైద్యులకు ఎమ్మెల్యే సన్మానం



**పత్తికొండ సెప్టెంబర్ 11:-** పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలలో గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఆది నాగేష్ మరియు వెంకటేశ్వర్లు ప్రమోషన్ తో బదిలీపై వెళ్తున్న వైద్యులను ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ ఘనంగా సన్మానించారు . గురువారం స్థానిక వైద్యశాలకు చేరుకుని అక్కడ వైద్యులకు దుశ్యాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తికొండ ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని, బదిలీపై వెళున్న డాక్టర్లను కొనియాడారు. గతంలో ఇక్కడ సరైన వైద్య సేవలు లేక ప్రజలు ఆదోని కర్నూల్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకునే వారని అన్నారు. కానీ గత టిడిపి ప్రభుత్వంలో ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు కొరత లేకుండా మరియు మందులు కొరత లేకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందుకు తగ్గట్టుగా ఇక్కడ పనిచేసే డాక్టర్లు తమ వైద్య వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారని, వీరి సేవలను ప్రజలు ఎప్పటికీ మరచిపోరు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వైద్యులను కోరారు. బదిలీపై వెళున్న వైద్యుల స్థానంలో మరొకరిని నియమించి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కల్పన, ఇతర వైద్యులు, టిడిపి నాయకులు సాంబశివరెడ్డి, సురేష్ కుమార్, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి ధర్మాసుపత్రి సమస్యలను పరిష్కరించండి



**వేంపల్లె సెప్టెంబర్ 11:-** భా.జా.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ ఐదు మాడలాలకు కూడాలి గా ఉన్న వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్యవిద్యా శాఖ మంత్రి ని కోరినట్లు భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం గండి క్షేత్రానికి విచ్చేసిన మంత్రి ని కలసి సమస్యలను విన్నవించారు. ఈ ఆసుపత్రికి ప్రతినిత్యం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 500మంది రోగులు చికిత్సలకు వస్తుంటారని అన్నారు. గత వైకాపా హయాంలో 9కోట్లతో చేపట్టిన ఆసుపత్రి విస్తరణ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయని తెలిపారు. దీనివల్ల వైద్య సిబ్బంది రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు మంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, మునగల చంద్ర రవి యాదవ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివకృష్ణ గండి మాజీ చైర్మన్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



**గాలివీడు సెప్టెంబర్ 11:-** గాలివీడు మండలం అరవీడు గ్రామంలో పకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకట్ మోహన్, వేణు అనె రైతు పోలంలో పి ఎం డీ ఎస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి . ఎం. డి ఎస్. సాగు చేయడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని, జీవవైవిద్యం పెరుగుతుందని, . అలాగే పీఎండీఎస్ (నవధాన్యాల సాగు) పద్ధతి ప్రాముఖ్యతను వివరించి, దాని ద్వారా నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, అదనపు ఆదాయం లభిస్తుందని, జీవవైవిద్యం పెరుగుతుందని, కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, పంటల్లో కలుపు తగ్గి చీడపీడలు మరియు తెగుళ్లను తట్టుకునే శక్తి పెరుగుతుందని, వాతావరణ మార్పులకు కూడా ప్రతిఘటించే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. రైతులు పకృతి వ్యవసాయం అవలంబించడం ద్వారా అనేక లాభాలు పొందవచ్చని సూచించగా, జేడిఏ శివనారాయణ కూడా రైతులు తప్పనిసరిగా పకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ యశోద, మొడల్ మేకర్ రామయ్య, యూనిట్ ఇన్ చార్జి యశోదమ్మ, ఐ సి ఆర్ పి లు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# ఆపదలో ఉన్నవారికి ఆపద బాంధవి

- ముక్క. రూపానంద రెడ్డి ఫౌండేషన్
- లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లి సెప్టెంబర్ 11 :-** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మాధవరంపాడు గ్రామానికి చెందిన శంకర్ పల్లి కుషల్ రాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలు కోల్పోయి వారి పరిస్థితి ఆర్థిక పరిస్థితి సర్లేనందున మానవత్వంతో ముఖారోపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా కుశల్ రాజుకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కును గురువారం వారి నివాసం ముక్కారూపానంద రెడ్డి సతీమణి. ఒక వరలక్ష్మి చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు రైల్వే కోడూరు ప్రజల కష్టాలలో అండగా నిలుస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపద బాంధవీక ముకారోపానందరెడ్డి ఫౌండేషన్ నిలుస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆర్థికంగా అండగా ఉంటాం అధైర్పడవద్దని భరోసా ఇచ్చారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తూ ప్రజల మనసుల్లో సృష్టిర స్థానాన్ని కల్పించుకున్న ముక్క కుటుంబ సభ్యులకు ఆపదలో ఉంది సహాయం పొందిన ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలుస్తోంది ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

# పిఎండిఎస్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం



**రాయచోటి రూరల్ సెప్టెంబర్ 11:-** రాయచోటి గొర్ల మీద వీడు ఎండపల్లి గ్రామంలో పకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకట్ మోహన్, లక్ష్మమ్మ అనే రైతు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ అనుసంధాన పంట సాగు చేయడం ద్వారా భూసారం మెరుగుపడుతుందని, జీవవైవిధ్యం పెరుగుతుందని, అలాగే ప్రధాన పంట నష్టపోయిన సందర్భాల్లో రైతులకు ఆదాయ నష్టం తగ్గుతుందని వివరించారు. అనంతరం బీజామృతం వినియోగంపై ప్రదర్శన నిర్వహించి, విత్తన శుద్ధి చేయడం వల్ల మొలక శాతం పెరుగుతుందని, విత్తనాల ద్వారా వచ్చే తెగుళ్లు మరియు వ్యాధులను అరికట్టవచ్చని, నారు ఆరోగ్యంగా పెరుగుతాయని తెలిపారు. అలాగే పీఎండీఎస్ (నవధాన్యాల సాగు) పద్ధతి ప్రాముఖ్యతను వివరించి, దీని ద్వారా నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, అదనపు ఆదాయం లభిస్తుందని, జీవవైవిధ్యం పెరుగుతుందని, కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, పంటల్లో కలుపు తగ్గి చీడపీడలు మరియు తెగుళ్లను తట్టుకునే శక్తి పెరుగుతుందని, వాతావరణ మార్పులకు కూడా ప్రతిఘటించే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ స్వాతమ్మ, రైతులు పకృతి వ్యవసాయం అవలంబించడం ద్వారా అనేక లాభాలు పొందవచ్చని సూచించగా, జేడిఏ శ్రీ శివనారాయణ కూడా రైతులు తప్పనిసరిగా పకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు...

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**కడప జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు, చంద్రా నాయక్**



**పులివెందుల సెప్టెంబర్ 11:-** పులివెందుల వ్యవసాయ డివిజన్ లోని పులివెందుల మండలంలోని అచ్చవెల్లి రైతు సేవా కేంద్రనీ కడప జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అక్కడ నిల్వఉన్న యూరియా బస్తాలను స్టాక్ రిజిస్టర్కు నందు ఉన్న బస్తాలకు వ్యత్యాసం ఏమన్నా ఉన్నాయా అని గమనించడం జరిగింది. అలాగే స్థానిక గ్రామ రైతులతో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు యూరియా కాకుండా ఇతరత్రా అవసరం అయినా ఎరువులను కూడా రైతు సేవా కేంద్రం ఇంచార్జి కి తెలియచేస్తే వాటిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అలాగే పులివెందుల ప్రయివేట్ ఎరువుల దుకాణాలను పరిశీలించి అందులో కూడా యూరియా నిల్వలను తనిఖీ నిర్వహించారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించడం అలాగే అధిక ధరలకు అమ్మడం జరిగితే సంబంధిత ఎరువుల దుకాణ దారుని లైసెన్సు రద్దు చేసి కఠిన తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. జిల్లాకు నిన్న 11 వందల మెట్రిక్ టన్నుల యూరియా నేడు 9 వందల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగింది. ఈ వచ్చిన యూరియాను రైతు సేవా కేంద్రాలకు 1000 టన్నులు అలాగే మరో 1000 టన్నుల యూరియాను ప్రయివేట్ ఎరువుల దుకాణాలకు కేటాయించడం జరిగింది అని తెలియ చేశారు. మరో 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరుగుతుందని అన్నారు. కావున యూరియాను పంటకు ఒకేసారి వేయకుండా దశల వారీగా వినియోగించుకోవాలని అన్నారు. యూరియాను మోతాదుకు మించి వాడినట్లు అయితే భూసారం దెబ్బతినడం మరియు దిగుబడిలో వ్యత్యాసం లేకపోడం, చీడ పీడీలు అధికమై దిగుబడి తగ్గే అవకాశం ఉంది అని తెలియచేసారు. కావున యూరియా కోసం రైతులు ఆందోళన చెందకుండా ప్రస్తుత అవసరాలకు మాత్రమే కొనుగోలు చేయాలని, రాబోవు పంట కాలానికి అన్ని ఎరువుల అవసరం అయిన మేరకు అందుబాటులో ఉంచుతామని తెలియచేసారు. టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్డీటి రెన్యూవల్ కోసం కలెక్టరేట్ ముట్టడి

**హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ మద్దతు**



**ఉరవకొండ సెప్టెంబర్ 11:-** ఆర్డీటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హరిత దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో హరితదివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి. మోహన్ నాయక్ విద్యార్థులతో కలసి సమావేశం నిర్వహించారు బి. మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కేంద్ర ప్రభుత్వం ఆపేడంతో ఎంతో మంది పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందవలసిన విద్య, వైద్యం హౌసింగ్, రైతులకు డ్రిప్ దివ్యాంగులకు, ఉపాధి నిధులు మంజూరు కాకపోవడంతో ఫీజులు మిగతా కార్యక్రమాలు ఆగిపోయ్యాయి పేద ప్రజల అభివృద్ధి ఆగిపోతుంది విద్యార్థులు చదువులు ఆగిపోతున్నాయి దివ్యాంగులు పరిస్థితి ఆధ్వన్నంగా తల్లిదండ్రులు పోషించ లేక ఇబ్బందులు పడుతున్నారు పేద, ప్రజల అభివృద్ధి జరగాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని , ను వెంటనే రెన్యూవల్ చేసి నిధులు విడదల అయ్యోలా చూడాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తున్నాము ఈకార్యక్రమంలో రాము రామకృష్ణ చంటి రమేష్ భాస్కర్ మణికంఠ ధరణి కుమార్ మధు రంగనాథ్ అంజి రవి కుమార్ చంద్రశేఖర్ మనోజ్ రాజశేఖర్ పాల్గొన్నారు

# బిసి సంఘాల వ్యక్తుల ఐకమత్యంగా ఉండాలి



**మార్కాపురం సెప్టెంబర్ 11:-** రాష్ట్ర వైఎస్సార్ సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు, ఎం ఎల్ సి రాచగోర్ల వెంకటరావు యాదవ్ ని కలిసి వివిధ బిసి సంఘాల వ్యక్తుల ఐకమత్యాన్ని సాధించి ,బిసి లకు ఎంతో అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి ని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన పరిస్థితులను పార్టీలోని బిసి వర్గాల వారికి సవివరంగా తెలియపరచాలని రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి బొడ్డు రమేష్ యాదవ్,రాష్ట్ర అఖిల భారత యాదవ మహా సభ ప్రధాన కార్యదర్శి, ఒంగోలు నగర పార్టీ అధ్యక్షుడు కటారు శంకర్ యాదవ్ ల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎం ఎల్ సి రమేష్ యాదవ్ తప్పనిసరిగా మీ అభిప్రాయం పరిగణనలోకి తీసుకుని 175 నియోజకవర్గ బిసి సంఘాల మద్దతుతో పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి ని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేసేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా బిసి వర్గాలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న యాదవ సామాజిక వర్గాల ఉన్నతి కోసం పార్టీలోని నాయకులు దన్నుగా నిలవాలని శంకర్ యాదవ్ తెలిపారు.

# ఐక్యంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం



**దేవనకొండ సెప్టెంబర్ 11:-** అంగన్వాడి కార్యకర్తలు ఐక్యంగా ఉద్యమించినప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ అన్నారు. గురువారం అంగన్వాడీ వర్కర్స్ మండల మహాసభ జ్యోతి లక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటమ్మ మరియు సిఐటియు మండల కార్యదర్శి అశోక్, మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారం పోయిన తర్వాత ఒకలాగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల కంటే ముందు పోరాటం నేపథ్యంలో అప్పటి ప్రతిపక్ష పార్టీ, ఇప్పటి అధికార పార్టీ తెలుగుదేశం అంగన్వాడీ వర్కర్స్ వర్కర్స్ సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరిస్తామని కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పింఛన్ సౌకర్యము, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు అంటే అంశాలను మా ప్రభుత్వం ద్వారానే మీకు అందిస్తామని మాయమాటలు చెప్పిన నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. నాటి నాయకులు అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఇప్పటికీ సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపడం లేదని, కావున భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో అందరూ ఐక్యంగా పోరాడుదాం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు లక్ష్మీ సరోజ వెంకటమ్మ రంగమ్మ సావిత్రి తో పాటుగా మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా మాబున్నీ, కార్యదర్శిగా ఎర్రమ్మ ఉపాధ్యక్షులుగా భార్గవి సహాయ కార్యదర్శిగా గంగమ్మ లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. **ఏఐటీయూసీ నుండి సిఐటియులో చేరిక.** ఏఐటియుసి ప్రాజెక్టు నాయకురాలు శ్రీదేవి మరియు కోటకొండ సెక్టార్ కు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ ప్రాజెక్టు కార్యదర్శి మండల నాయకురాలు మాబున్ని ఆధ్వర్యంలో సిఐటియు లో చేరారు. జిల్లా కార్యదర్శి వెంకటమ్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమస్యలపై పోరాటాలు చేసేది సిఐటియు నేనని అన్నారు. శ్రీదేవి చేరిక సిఐటియు కి మరింత అదనపు బలం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మన యూనియన్ మరింత విస్తృతం చేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

# అధ్వానంగా మారిన ఆలూరు ప్రభుత్వ ఐటిఐ దుస్థితి




**ఆలూరు సెప్టెంబర్ 11:-** ఆలూరు మండలంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో వసతుల అద్వానంగా మారడంతో విద్యార్థులు ప్యూర్ ఇబ్బంది పడుతున్నారని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు అన్నారు. గురువారం ఆలూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల సమస్యలపై విద్యార్థి సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. సొంత భవనాలు లేక తాత్కాలికంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1 లో కొనసాగుతున్న ఐటిఐ తరగతి గదుల పురాతన భవనం శిథిలా వ్యవస్థకి చేరి విద్యార్థుల పరిస్థితి ప్రమాదకరంగా మారింది అన్నారు. విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన ఐటిఐ తాత్కాలిక పురాతన భవనం పై కప్పుకు మరమ్మతులు చేయించాలని, ఐటిఐ సొంత భవనాలు నిర్మాణాల కొరకు నిధులు కేటాయించాలని, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులతో కళాశాల ముందు నిరసన తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఉద్యమాలు చేపడతామని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలి



**ఉరవకొండ సెప్టెంబర్ 11:-** రైతు సమస్యలపై వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో పామిడి లో నిర్వహించిన సమావేశంలో ఐటీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సమస్యల వలయంలో చిక్కుకొని అల్లాడుతుంటే విజయోత్సవ సభల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు అన్నారు. యూరియాకొరత తీర్చి రైతులకు ఉపశమనం కల్పించాలని రైతు పండించిన ఒక్క పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు. ముఖ్యంగా రాయలసీమలో ప్రధానంగా పండించే ఉల్లి మెరప తమెట చీనీ నిమ్మ తృణధాన్యాలకు గిట్టుబాటు ధర లేక రైతు కుదేలు అవుతున్నాడు అన్నారు ప్రభుత్వం వెంటనే ఎకరాలు ఇరవైవేల రూపాయలు పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే రైతుల తరపున చెల్లించాలి. కొన్ని మండలాల్లో అధిక వర్షాలు కొన్ని మండలాల్లో తీవ్ర వర్షాభావం వలన రైతులు దిక్కుతోచని పరిస్థితి లో ఉన్నారన్నారు. అనంతపురం కేంద్రంగా కోట్ల రూపాయల ప్రజాధనం తో నిర్వహించిన సభలో ఎక్కడ అనంతపురం రైతులను ప్రత్యేకంగా ఉపశమనం లేదు. ఇలానే రైతులను పట్టించుకోకపోతే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని కూటమి ప్రభుత్వం ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నారప్ప నాయకులు ఉమేష్ ఏకాంత్ రెడ్డి వెంకట్ నాయక్ సునీల్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నామ్‌కు సంబంధించి ఆర్డిఓతో హార్టికల్చర్ అధికారులతో సమావేశం

**• మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్ యాదవ్**



**పులివెందుల సెప్టెంబర్ 11:-** పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఈ నామ్ కు సంబంధించి ఆర్డిఓ తో హార్టికల్చర్ అధికారులతో వ్యవసాయ మార్కెట్ అధికారులతో పులివెందుల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ చర్చించారు అదేవిధంగా రైతులకు ఏ విధంగా లాభం చేర్చొచ్చాలి రైతుల ఎదుగుదలకు మన వంతు ఏం చేయాలి అనే విషయాలపై అది తర్వాత చర్చించారు అదేవిధంగా మార్కెట్ యార్డ్ లో ఉన్న సమస్యల పైన ప్రత్యేకత నుంచి వాటి సమస్య పరిష్కరించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరు కూడా కలిసికట్టుగా రావాలని చైర్మన్ అమర్ యాదవ్ అన్నారు భవిష్యత్తులో పులివెందుల మార్కెట్ ను మంచి వ్యాపార కేంద్రంగా ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు

# 2003-డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌ను పునరుద్దించాలి

**- డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం**



**పులివెందుల టౌన్ సెప్టెంబర్11:-** కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు(7361 మంది), పోలీసులు(1821), గ్రూప్ 1 -గ్రూప్ 2 ఉద్యోగులకు(1800) పాత పెన్షన్ సాధనకై మహా నిరసన కార్యక్రమంలో భాగంగా పులివెందుల తాలూకా కేంద్రం నందు 2003- డీఎస్సీ ఉపాధ్యాయులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి మహా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వరరెడ్డి, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం అమలు తేది 01-09-2004 కు ముందు నియామక నోటిఫికేషన్లు విడుదలై 01-09-2004 తదుపరి నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న సుమారు 11000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉపాధ్యాయతాలూకా కేంద్రం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో పులివెందుల అధ్యక్షుడు జగన్నాథ రెడ్డి మరియు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు శివశంకర్ నంద్యాల శ్రీనివాసులురెడ్డి, విజయ వర్ధన్ రెడ్డి పెద్దిరెడ్డి విశ్వనాథరెడ్డి రాఘవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్‌గా డా అట్టాడ సిరి



**కర్నూలు సెప్టెంబర్ 11:-** కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డా.అట్టాడ సిరిని కర్నూలు జిల్లా కలెక్టర్గా నియమించారు. గురువారం ఈ మేరకు అమరావతి నుండి 12 మంది జిల్లా కలెక్టర్ల బదిలీ ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై ఐ.ఈ. సి. అవగాహన కార్యక్రమం

**పులివెందుల సెప్టెంబర్ 11:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ , కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ. ఈ. సి. క్యాంపెన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఏపీశాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150మంది హై స్కూల్ స్టూడెంట్స్ , ప్రిసిపల్ సుదర్శన్ రెడ్డి ప్రాజెక్ట్ మేనేజర్ వల్లి,ఔట్ రీచ్ వర్కర్ లు పుష్ప రాజు, మేరీ, అనురాధ, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య మరియు కళాశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**పత్తికొండ సెప్టెంబర్ 11:-** విద్యార్థుల సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర పోషిస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం పత్తికొండ మండల సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వినుత, కళ్యాణి, మారుతి, చంద్ర మోహన్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులను పూజించే సంప్రదాయం అనాదిగా వస్తుందని, ఈ సంప్రదాయం తరతరాలకు వర్ధిల్లాలని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బడిఈడు పిల్లలందరికీ బడుల్లోనే చేర్పించాలనే అంశంలో కర్నూలు జిల్లా లో పత్తికొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, ఆన్‌లైన్ తరగతులు సద్వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### 15 మంది స్మగ్లర్లు

### రెండు కార్లు15మంది స్మగ్లర్లు అరెస్ట్




**రాయచోటి సెప్టెంబర్ 11:-** అన్నమయ్య జిల్లా సానిపాయ అటవీప్రాంతంలో 15 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 15మంది స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి స్మగ్లింగ్ కు ఉపయోగించిన రెండు కార్లను సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ అన్నమయ్య జిల్లా సానిపాయ, వీరబల్లి ప్రాంతంలో కూంబింగ్ చేపట్టింది. అప్పయ్యగారిపల్లి అటవీప్రాంతంలో చేరుకునే సరికి అక్కడ రెండు కార్లు కనిపించాయి. వాటిని సమీపించడంతో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను కార్లలోకి లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టగా పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిని వెంబడించి 15మందిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా 15 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య, చిత్తూరు, జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. వాహనాలు, దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు.వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బంజారా నేత బాధ్యా నాయక్ మృతి



**ఉరవకొండ సెప్టెంబర్ 11:-** వెంకటమ్మ బాయ్ భర్త కె బద్యా నాయక్ మృతి పట్ల పలువురు ప్రగాఢ సంతాపం ప్రకటించారు శాసన మండలి సభ్యులు వై శివరామిరెడ్డి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె కేశవ నాయక్ మృతదేహాన్ని సందర్శించి పుష్పగుచ్ఛముచ్చి సంతాపం ప్రకటించారు అలాగే తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలుగుదేశం నాయకులు నాగభూషణం చౌదరి వ లి నాగేంద్ర నాగన్న లతోపాటు రూపానాయక్ తండా నంగరేర్ నాయక్ ఎస్.కె సుబ్రహ్మణ్యం డావో ఉమాపతి కార్బరి రామా నాయక్ మాజీ జెడ్పిటిసి తులసీదాస్ నాయక్ గ్రామ సంఘం ప్రతినిధి దాసు నాయక్ మాజీ సర్పంచ్ సోమీబాయి రామక్కబాయి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమావత్ డక్యా నాయక్ విద్యా కమిటీ అధ్యక్షులు కె వెంకటేష్ నాయక్ మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు దేవుల నాయక్ సింగల్ విండో డైరెక్టర్ దాసు నాయక్ వెటర్నరీ అసిస్టెంట్ ఎస్ బద్రి నాయక్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి రమావత్ సోమనాయక్ కె సూర్య నాయక్ తదితరులు పార్థవదేహాన్ని సందర్శించి పుష్ప గురించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు

## వెంకట కోట యాదవ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**చిలకలూరిపేట సెప్టెంబర్ 11:-** శుక్రవారం సాయంత్రం చిలకలూరిపేట వెంకట కోటయ్య గారి గెస్ట్ హౌస్ లో జరిగినటువంటి అభినందన సభ లో భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ భాగమైనటువంటి గిరిజన సంక్షేమ కమిటీకి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన శ్రీను నాయక్ కు జాతీయ అఖిలభారత యాదవ మహా సంఘం సెక్రటరీ జనరల్ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మద్దుల వెంకట కోట యాదవ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. చిలకలూరిపేట కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనుల యొక్క సంక్షేమం చేయడానికి చూడటానికి శ్రీను నాయక్ ఈ పదవిని ఆ పార్టీ ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు అభినందనలు తెలియజేస్తున్నానని గత 17 సంవత్సరాలుగా శ్రీను నాయక్ చిలకలూరిపేట ప్రాంతంలోనే కాక వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల యొక్క అభ్యున్నతి కోసం తనతో పాటు నడుస్తున్నారని వివిధ కులాల మతాల యొక్క ఐకమత్యాన్ని సాధించి ఆయా వర్గాల ఉన్నతి కోసం సమస్యల పరిష్కారం కోసం తనతో పాటు వెన్నంటి ఉన్నారని మద్దుల తెలియజేశారు. వివిధ హోదాల్లో సిపిఐ పార్టీలో పనిచేసినప్పటికీ కూడా శ్రీను నాయక్ అట్టడుగు వర్గాల



అభివృద్ధి కోసం తన శాయశక్తుల పోరాటాలు చేశారని అన్నారు. అన్నార్తులకు ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు అండగా ఉంటూ వారికి ఏదైనా ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు కలిగిన సామాజిక పరువైనటువంటి ఇబ్బందులు కలిగిన తన దగ్గరికి తీసుకొని వచ్చి చర్చించిన పిమ్మట స్థానికంగా చిలకలూరిపేటలో ఉన్నటువంటి వివిధ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల యొక్క చిరు సమావేశం నిర్వహించి సంబంధిత బాధితులకు సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. బీసీ వర్గాల వారికి ఉన్నటువంటి సంపన్న శ్రేణి సర్టిఫికెట్ జారీ విషయంలో ఈ ప్రాంత అధికారులు ఎవరైనా అవగాహన లేని తో సంపన్న కాదు అని సర్టిఫికెట్ ఇవ్వడంలో అలసత్వం వహించిన ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన తామందరము ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు అవగాహన కల్పించి బాధితులకు అండగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అందులో తనతో పాటు శ్రీను నాయక్ చేసినటువంటి కృషి ఈ ప్రాంత బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తెలియంది కాదని మద్దుల తెలిపారు. అనేక మార్లు ఆయా వర్గాల యొక్క ఇబ్బందులను గమనిస్తూ ముందుకు సాగుతున్నామని సమసమాజ నిర్మాణంలో తమ వంతు కర్తవ్యం గా మా కమిటీ సభ్యులందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భవిష్యత్తులో కూడా మా ఐక్యవేదికలో ఉన్నటువంటి సభ్యులందరూ కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ అటువంటి వారందరికీ కూడా మా ఐక్యవేదిక పూర్తిగా అండగా ఉంటుందని మద్దుల వెంకట కోటయ్య యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జరిగినటువంటి సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్,చిలకలూరిపేట ప్రాంత ఐక్యవేదిక అధ్యక్షులు నగేష్ రాష్ట్ర బీసీ నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు లతోపాటు అనేకమంది ఐక్యవేదిక సభ్యులు పాల్గొని శ్రీను నాయక్ ఘన సన్మానం నిర్వహించారు

## పార్కులో వాకర్స్‌కి అన్ని వసతులు కల్పించండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి సెప్టెంబర్ 11:-** పద్మావతి పార్కులో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి, జిమ్ పరికరాలకు మరమ్మత్తులు చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం పద్మావతి పార్కు, పక్కనే ఉన్న మస్టర్ గదిని కార్పొరేటర్ షాలిని,అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. పార్కు పక్కన ఫుట్ పాత్ పైన ఉన్న షాపులు తొలగించాలని, మస్టర్ గది పక్కన ఉన్న మరుగుదొడ్లలో కుళాయిలు బాగు చేయించాలని, వాకింగ్ ట్రాక్ బాగు చేయించాలని టీడీపీ నాయకులు శ్రీధర్ వర్మ, వాకర్స్ కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పద్మావతి పార్కుకు వచ్చే వారి కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి, జిమ్ పరికరాల మరమ్మత్తులు చేయించాలని అన్నారు. పార్కులో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి సుందరంగా తీర్చి దిద్దాలని అధికారులకు సూచించారు. అలాగే మరుగుదొడ్ల లో నీటి కుళాయిలు ఏర్పాటు చేసి నీరు వృథా కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఫుట్ పాత్ లపై ఉన్న దుకాణాలు తొలగించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మహేష్, శిల్ప, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లాలోని ఉల్లి రైతులు ఉల్లి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ● జిల్లా జాయింట్ కలెక్టరు అదితి సింగ్



**కడప సెప్టెంబర్ 11 : -** జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా ఇప్పటికే ప్రారంభమైన.. మైదుకూరు, కమలాపురం ఉల్లి కొనుగోలు కేంద్రాలను ఆయా ప్రాంత ఉల్లి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రైతుల నుండి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి కొనుగోలు ప్రక్రియపై.. జిల్లా ఇంచార్జి కలెక్టరు, జేసీ అదితి సింగ్ సంబంధిత ఉద్యాన, మార్క్ ఫెడ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టరు మాట్లాడుతూ.. ఒక క్వింటాల్ ఉల్లి ధర రూ. 1200 /- ప్రకారం e-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం ఉల్లి పంటను కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలోని మైదుకూరు, కమలాపురం నియోజకవర్గ కేంద్రాల్లోని మార్కెట్ యార్డుల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉల్లి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోలు ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణలోకి తీసుకుని ఈ కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జేసీ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఉల్లిపంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన పెంచాలన్నారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి తదితరులు పాల్గొన్నారు.

## మీకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి సెప్టెంబర్ 11:-**జాతీయ మహిళా సాధికారిత సదస్సులో ఎవ్వరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించి సదస్సును విజయవంతం చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 14, 15 తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు విధులు కేటాయించిన అధికారులతో గురువారం సాయంత్రం కమిషనర్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లు, తదితర అంశాలపై అధికారులకు విధులు కేటాయించామని తెలిపారు. విధుల్లో ఎవ్వరూ అలసత్వం వహించకుండా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వచ్చిన అతిథులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, రవి, ఏసిపి మూర్తి, మధు, డి.ఈలు రమణ, మహేష్, మధు, శిల్ప , వెంకట ప్రసాద్, లలిత, రాజు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన




**కడప సెప్టెంబర్ 11:-**కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప నగరం రాధాకృష్ణ నగర్ లోని బాలుర సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నెంబర్ 3 విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా 'ఈగల్' బృందం, మరియు నార్కోటిక్ బృందము స్థానిక 1 టౌన్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ తమ పాత్ర పోషించాలని అధికారులు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమైనదని, రేపటి సమాజరూపకర్తలు నేటి విద్యార్థులేనని విద్యార్థులు బాగా చదివి సమాజానికి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని, మత్తు పదార్థాల బారినపడి తమ జీవితాలను కుటుంబాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్చరించడం జరిగింది. మీ సమీప ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ దుర్వినియోగం జరుగుతున్నట్లు మీకు తెలిసిన యెడల టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హాస్టల్ వార్డెన్ డ్రగ్స్ నివారణలోభాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రమేష్ బాబు , 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రతాపరెడ్డి వారి సిబ్బంది, నార్కోటిక్ సెల్ నుండి ఏఎస్ఐ మల్లయ్య , ఈగల్ బృందం సభ్యులు అయూబ్ ఖాన్, గురు శేఖర్ పాల్గొన్నారు.

## వేముల మండలం ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన పి.గంగాదేవి

### ఎంపీపీతో కలిసి మండల ప్రజా సమస్యలపై చొరవ చూపుతామన్న ఎంపీడీఓ.



**వేముల సెప్టెంబర్ 11:-**వేముల మండలం నూతన ఎంపిడిఓగా పి.గంగాదేవి గురువారం మధ్యాహ్నం బాధ్యతలను చేపట్టారు.గత కొన్ని నెలలుగా వేముల మండలంకి పూర్తిస్థాయి ఎంపిడిఓ లేకపోవడంతో పులివెందుల ఎంపిడిఓ కృష్ణమూర్తి ఇంచార్జి ఎంపిడిఓగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తూ వస్తున్నారు.అయితే ఇటీవల పలువురికి పదోన్నతులు కల్పించడంతో చెన్నూరు ఏఓ (ఇంచార్జి ఎంపిడిఓ) గా విధులు నిర్వర్తిస్తున్న పి.గంగాదేవినీ వేముల మండలం పూర్తి స్థాయి ఎంపిడిఓగా నియమించారు.దీనితో వేముల మండలం ఎంపిడిఓగా పి.గంగాదేవి బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఎంపిడిఓ గంగాదేవి మాట్లాడుతూ...ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది సమయపాలన పాటించాలని,మండలంలోని సచివాలయం సిబ్బంది సకాలంలో విధులకు రావాలి అని ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అన్నారు.వేముల మండలంను ఎంపీపీ నిధులతో ఎంపీపీ గంగాదేవి ఆదేశాలతో మరింత అభివృధి చేస్తాం అని అన్నారు.అంతకు ముందు ఎంపిడిఓను ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనుల పై చర్చించారు.ముఖ్యంగా వేముల మండలంలో ఎక్కడ త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా నిశాంత్ కుమార్ నియామకం



**రాయచోటి సెప్టెంబర్ 11:-** అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా నిశాంత్ కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుత కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను బదిలీ చేశారు. నిశాంత్ కుమార్ గతంలో ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా పనిచేశారు.కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో చామకూరి శ్రీధర్ జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేయడమే కాక, భూ కబ్జాదారుల్లో ముప్ప తిప్పలు పెట్టిన అధికారిగా పేరు సంపాదించారు. భూ కబ్జాలను అరికట్టడంలో ఆయన చూపిన కట్టుదిట్టమైన చర్యలతో జిల్లా ప్రజల నుండి ప్రశంసలు పొందారు. అయితే ఆయనను ఎక్కడికి బదిలీ చేశారో ఇంకా తెలియాల్సి ఉంది.


తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## ఎదురుదాడి రాజకీయాల్లో

# ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుటుంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న




ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ దజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరపున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నానివంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్ధాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

---

# ట్రంప్ చెలగాటం.. భారత్‌కు ఇరకాటం

**• అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు**

**వాషింగ్టన్,సెప్టెంబర్11:**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల



కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

## జ్ఞాన సముపార్జన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )



**తిరుమల,సెప్టెంబర్11:** మన జ్ఞానం అందరికీ ఉపయోగపడాలి. ఎందుకంటే మనం సాధించా లనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. జ్ఞానాన్ని సముపార్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.

---

# వీసాలపై వెయ్యికళ్ల నిఘా

అమెరికాలోని భారతీయ విద్యార్థుల కదలికలపై నిఘా పెంచిన సంగతి తెలిసిందే. భారత దేశంనుంచి విద్యార్థులు నిజంగా చదువులకోసం వచ్చారా లేదా చట్ట వ్యతిరేకంగా ఏవైనా ఉద్యోగాలు చేస్తున్నారా సరైన అధికారిక పత్రాలతో వచ్చారా వాళ్ల బ్యాంకు లావాదేవీలు ఎలా ఉన్నాయి తదితర అంశాలపై తీవ్రంగా నిఘా కొనసాగుతోంది. అదేవిధంగా ఇప్పుడు తాజాగా హెచ్1బి, ఎఫ్1 వీసాదారుల అనధికారిక సంపాదనపైనా నిఘా పెడుతున్నారు. ఈ మేరకు పన్ను చెల్లింపుదారుల సమాచారాన్ని ఇమిగ్రేషన్ అధికారులకు ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అందించడం మొదలైంది.పన్నులు చెల్లించిన, దాఖలు చేసిన ఆదాయం కంటే అనధికారిక సంపాదనపైనే పరిశీలించడం ప్రారంభమైంది. దీంతో సైడ్ ఇన్‌కమ్‌పై ఆధారపడే అనేక మంది వలసదారులను అమెరికా నుంచి పంపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాలో ఇప్పుడు వలసదారులకు సైడ్ ఇన్‌కమ్‌ను నేరంగా పరిగణించే పరిస్థితి ఏర్పడింది. రాయబార కార్యాలయాలు, పోర్టుల వద్ద ప్రవేశ సమయంలో హెచ్1బి వీసాదారులను ఈ విషయాలపై ప్రత్యేకంగా ప్రశ్నిస్తున్నారు. గతంలో విద్యార్థులుగా ఉన్నప్పుడు అనధికారికంగా ఎలాంటి వ్యవహారాలు సాగించారో ఆరా తీస్తున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా వెట్టింగ్ ద్వారా వీసాదారుల ప్రవర్తనను పరిశీలిస్తున్నారు. కొన్ని నెలల క్రితం అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థులు తమ యూనివర్శిటీల క్యాంపస్‌ల బయట పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారన్న అనుమానం ఎక్కువైంది.అమెరికా యూనివర్శిటీల్లో లక్షమందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరిపై నిఘా కొనసాగుతోంది. అమెరికాలో ఎంఎస్ చేసిన తరువాత తాత్కాలిక ఉద్యోగాలు చేసుకోవడానికి (ఇవి కూడా స్కిల్డ్ మాత్రమే) ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఒపిటి) ఇస్తారు. 202324 గణాంకాల ప్రకారం భారతీయ విద్యార్థులు 97,556 మంది ఒపిటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఒపిటి చేసిన తరువాత ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా మరికొంత కాలం అమెరికాలో ఉండవచ్చు. అయితే ఇప్పుడు అలాంటి అవకాశం కనిపించడం లేదు. ఎంఎస్ పూర్తయిన వెంటనే ఉద్యోగం వస్తే సరేసరి. లేకుంటే మూటాముల్లె సర్దుకుని వెంటనే స్వదేశానికి బయలుదేరక తప్పదు. అమెరికా వెళ్లడంకోసం ఒక్కో విద్యార్థి సగటున రూ. 35 లక్షల నుంచి రూ. 49 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. వీరు అమెరికాలో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసి అప్పులు తీర్చగలుగుతున్నారు. ఇలాంటి



పరిస్థితుల్లో ఒపిటి ఎత్తివేస్తే తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని ఆవేదన చెందుతున్నారు. విద్యార్థులు చదువుకోసం కాకుండా వేరే ఉద్యోగాల కోసమో, ఉపాధి కోసమో వచ్చినట్టు తేలితే చిక్కులు తప్పవు. ఇదంతా అమెరికాలోని ఉద్యోగాలు అమెరికా వాళ్లకే (మేడ్ ఎగైన్ గ్రేట్ అమెరికా మాగా) అన్న నినాదం ఊపందుకుంటోంది. అమెరికాలో మొత్తం జనాభాలో 1.5 శాతం వరకు ప్రవాస భారతీయుల ఉనికి కనిపిస్తోంది. అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న వివాదం ఎక్కువవుతోంది. ఇదే వీసాదారుల పాలిట శాపంగా తయారవుతోంది. హెచ్1బి వీసాల్లో 70 శాతం భారతీయులే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులన్న ద్వేషం జడలు విప్పుతోంది. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకుని పనిచేయించుకోవడంతో ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించవలసి వస్తోందని ట్రంప్ ప్రభుత్వం లెక్కలు తీస్తోంది. ఏటా దాదాపు 10,000 మంది హెచ్1బి వీసాదారులతోపాటు 60,000 నుంచి 70,000 మంది విద్యార్థులు అమెరికాకు వస్తుంటారు. వీరిలో 80% కంటే ఎక్కువ మంది యువతరం ఐటి, ఫైనాన్స్‌లో పనిచేస్తున్నవారే ఉంటున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆశయానికి ఈ హెచ్1బి ప్రక్రియ దెబ్బతీస్తుందని ట్రంప్ అభిప్రాయం. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. వీసా తిరస్కరణలు అత్యధికంగా పెరిగాయి.మన దేశంనుంచి అమెరికాకు వెళ్లడానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హెచ్1బి వర్క్ పర్మిట్, ఎఫ్1 స్టూడెంట్ వీసా, హెచ్4 డిపెండెంట్ వీసా, హెచ్3 వీసా, 01 వీసా, పి వీసా, ఆర్1 రెలీజియన్ వీసా ఈ విధంగా నాన్ ఇమిగ్రెంట్ వీసాల ద్వారా అమెరికాకు వెళుతుండటం పరిపాటిగా వస్తోంది. అయితే ఇప్పుడు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఇకపై మరో దేశంలో ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేదని తాజా నిబంధనలు చెబుతున్నాయి. వీరు తమ స్వదేశంలోనే అమెరికా ఎంబసి, కాన్సులేట్‌లో మాత్రమే ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం షెడ్యూల్ చేసుకోవాలని కొత్త నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ సమయంలో భారత్‌లో వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు మూడేళ్ల కాలం ఎదురు చూడవలసి వచ్చేది. దీంతో చాలా మంది భారతీయులు థాయ్‌లాండ్, సింగపూర్, జర్మనీ, బ్రెజిల్ వంటి దేశాలకు వెళ్లి త్వరగా వీసాలు పొందేవారు. ఇప్పటికే భారత్‌లో బీ1, బీ2 వీసాల ఇంటర్వ్యూలకు సుమారు మూడున్నర నెలల సమయం పడుతోంది.

# యూఏఈపై భారత్ భారీ విజయం



ఆసియా కప్ ను తనదైన స్టైల్లో ఇండియా ప్రారంభించింది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్.. బుధవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో పసికూన, ఆతిథ్య యూఏఈపై 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ భారత బౌలర్ల ధాటికి బెంబేలెత్తిపోయింది. కేవలం 13.1 ఓవర్లలోనే 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలీషన్ షరాఫు (17 బంతుల్లో 22, 3 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కరర్ గా నిలిచాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ((4/7) బంతితో మాయ చేసి అద్భుతం చేశాడు. అనంతరం ఛేజింగ్ ను కేవలం 4.3 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి కంప్లీట్ చేసిన భారత్, 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (16 బంతుల్లో 30, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ వికెట్ ను జునైద్ సిద్దిఖీ తీశాడు. ఈ ఫలితంలో టోర్నీలో ఇండియా బోణీ కొట్టడంతోపాటు గ్రూప్-ఏలో తొలి విజయాన్ని సాధించింది. తర్వాత మ్యాచ్ లో భాగంగా ఈనెల చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో ఆదివారం (14న) తలపడనుంది. చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన భారత్ కు ఓపెనర్లు అభిషేక్ శర్మ , శుభమాన్ గిల్ (20 నాటౌట్) తుఫాన్ అరంభం అందించారు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్ గా మలిచిన అభిషేక్ తన ఉద్దేశాన్ని చాటాడు. ఈ మ్యాచ్ ద్వారా పొట్టి ఫార్మాట్ లో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన గిల్ కూడా చెలరేగాడు. వీరిద్దరూ విధ్వంస సృష్టించడంతో యూఏఈ బౌలర్లకు ఏం చేయాలో అర్థం కాలేదు. తొలి ఓవర్లోనే మరో బౌండరీని అభిషేక్ బాదడంలో పది పరుగులు వచ్చాయి. తర్వాత ఓవర్లో గిల్ కూడా ఒక ఫోర్, సిక్సర్ కొట్టి జోరును ప్రదర్శించాడు. అలా వీరిద్దరూ పరుగులు వేట సాగించడంతో పరుగులు చకాచకా వచ్చాయి. మూడో ఓవర్లలో అభిషేక్ మరోసారి ఒక ఫోర్, సిక్సర్ కొట్టడంలో టార్గెట్ కరుగుతూ వచ్చింది. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో అభిషేక్ ఔటవడంతో తొలి వికెట్ కు నమోదైన 48 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది... ఆ తర్వాత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (7 నాటౌట్) తో కలిసి గిల్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. నిజానికి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈకి శుభారంభమే దక్కింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ ముహమ్మద్ వసీమ్ (19) తో కలిసి ఆలీషన్ తొలి వికెట్ కు 26 పరుగులు జోడించి, మంచి స్టార్ట్ ను అందించాడు. అయితే అలీ షన్ ఔటయ్యాక యూఏఈ కుదుపునకు లోనైంది. ఓ ఎండ్ లో వసీమ్ నిలబడినా, వచ్చిన ప్లేయర్ల వచ్చినట్లు వెనుదిరిగారు. ముఖ్యంగా ఒకానొక దశలో 46/2 తో మంచి స్థితిలో నిలిచిన యూఏఈ ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలింది. కేవలం 11 పరుగుల తేడాతో మిగతా 8 వికెట్లను చేజార్చుకుంది. ముఖ్యంగా కుల్దీప్ స్పిన్ మంత్రానికి ఆతిథ్య జట్టు వద్ద సమాధానం లేకుండాపోయింది. మరో ఎండ్ లో శివమ్ దూబే కూడా మూడు వికెట్లతో రాణించాడు. స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తికి తలో వికెట్ దక్కింది. ఈ ఫార్మాట్ లో భారత్ పై ఒక ప్రత్యర్థి నమోదు చేసిన అత్యల్ప స్కోరు ఇదే కావడం విశేషం.

# సూర్యకుమార్ యాదవ్‌పై నెటిజన్లు ప్రశంసలు

ఆసియా కప్ 2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిర్ణయాలు, ఆటతీరుపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శభాష్ సూరీడు%ొ% మాట నిలబెట్టుకున్నావ్ అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కొడియాడుతున్నారు. ఈ మ్యాచ్‌లో ప్రధాన ఆకర్షణ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే గత ఏడాది టీమిండియా తరపున అద్భుత ప్రదర్శన చేసినా, శుభ్‌మన్ గిల్ తిరిగి వైస్ కెప్టెన్‌గా జట్టులో చేరడంతో సంజూ స్థానంపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. గిల్ గైర్హాజరీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజూ, పది ఇన్నింగ్స్‌లలో మూడు శతకాలతో తన సత్తా చాటాడు. కానీ గిల్ రాకతో సంజూ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కుతుందా లేదా అన్న ప్రశ్న అభిమానులను కలవరపెట్టింది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే లాంటి సీనియర్ ఆటగాళ్లు ఉండగా, ఫినిషర్‌గా జితేష్ శర్మకు మంచి అవకాశాలు ఉన్నాయని నిపుణులు భావించారు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించడం అతనికి అదనపు బలం ఇచ్చింది. దీంతో సంజూ మరోసారి బెంచ్‌కే పరిమితమవుతాడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే మీడియా అడిగిన ప్రశ్నకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. సంజూ శాంసన్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతనికి తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపాడు. అలాగే తుది జట్టు ఎంపికలో న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని హింట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే, యూఏఈతో తొలి మ్యాచ్‌లో సంజూని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడం ద్వారా సూర్య తన మాట నిలబెట్టుకున్నాడు. దీంతో నెటిజన్లు సూర్యను సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. కెప్టెన్ కూల్, సంజూపై నమ్మకం చూపిన నిజమైన నాయకుడు అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే మరోవైపు కొందరు అభిమానులు, శుభ్‌మన్ గిల్ కోసం సంజూకు అన్యాయం చేయకూడదని సూచిస్తున్నారు. సంజూను ఓపెనర్‌గా కొనసాగిస్తేనే అతని ఆటతీరు మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.







# భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు అవుతుందా..?

ఆసియా కప్ 2025లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభం చేసింది. మొదటి మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఇప్పుడు టీమ్ ఇండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ మ్యాచ్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతమంది లా విద్యార్థులు భారత్-పాక్ మ్యాచ్‌ను రద్దు చేయాలని ఈ పిటిషన్ వేశారు. పహల్గామ్ దాడి తర్వాత మ్యాచ్ నిర్వహించడం ప్రజలను, అమరులైన భారత సైనికులను అవమానించడమేనని వాదనలు వినిపించారు. గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. నలుగురు లా విద్యార్థులు ఊర్వశి జైన్ నేతృత్వంలో పిటిషన్ దాఖలు చేశారు. ఊర్వశిని జస్టిస్ జె.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్ ముందు ప్రవేశపెట్టగా, మ్యాచ్‌ను ఆపకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది. పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలని కోరారు. మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 14న జరగాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు ధర్మాసనం "మ్యాచ్‌ను ఆపకూడదు" అని పేర్కొంది. మరోవైపు న్యాయవాది మళ్లీ డిమాండ్ చేస్తూ కనీసం కేసును రిజిస్టర్ చేయాలని కోరగా, సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా తిరస్కరించింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహించడం దేశ గౌరవానికి భంగం కలిగించడమేనని, అమరులైన భారత సైనికులు, ప్రాణాలు కోల్పోయిన వారిని అవమానించడమేనని వాదనలు వినిపించారు. క్రికెట్‌ను దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ పరిగణించకూడదని వాదించారు.




# హార్దిక్ పాండ్యాతో పోల్చడాన్ని ఖండించిన శివమ్ దూబే

ఆల్‌రౌండర్ శివమ్ దూబే తాను హార్దిక్ పాండ్యాతో తనను పోల్చుకోవడం సరికాదని చెప్పాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ తనకు అన్నయ్య లాంటివాడని, అతడి నుంచి నిరంతరం నేర్చుకుంటున్నానని తెలిపాడు. బుధవారం, సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈకి వ్యతిరేకంగా జరిగిన ఆసియా కప్ 2025 గ్రూప్ ఎ మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ తర్వాత దూబే మీడియాతో మాట్లాడాడు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ కేవలం నాలుగు పరుగులకు మూడు వికెట్లు తీశాడు. దీంతో భారత జట్టు కేవలం 13.1 ఓవర్లలో యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. భారత జట్టు ఇద్దరు మీడియం-పేస్ ఆల్‌రౌండర్లను ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంచింది. జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. మిగిలిన బౌలింగ్‌కు శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా ఉన్నారు. శివమ్ దూబే కేవలం రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసి తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దూబే మాట్లాడుతూ, "హార్దిక్ నుండి నేను నేర్చుకుంటూ ఉంటాను. అతను నాకు అన్నయ్య లాంటివాడు. ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో అతని అనుభవం చాలా ఎక్కువ. అతని నుండి నేను ఎంత నేర్చుకోగలిగితే అంత నేర్చుకోవాలని అనుకుంటున్నాను. నేను ఎప్పుడూ నన్ను అతనితో పోల్చుకోవాలనుకోలేదు" అని చెప్పాడు. దూబే, హార్దిక్ ఇద్దరూ పేస్-బౌలింగ్ ఆల్‌రౌండర్లు. అయితే, భారత జట్టు వారిని వేర్వేరు పాత్రల కోసం ఉపయోగిస్తోంది. ఇద్దరూ 2024లో టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో ఉన్నారు. హార్దిక్ టీమిండియా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో ఒక ముఖ్య ఆటగాడిగా స్థిరపడ్డాడు. కానీ, దూబే ఇంకా తనకి వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి దూబే ఏడు మ్యాచ్‌లలో బౌలింగ్ చేసి ఎనిమిది వికెట్లు తీశాడు. గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఇచ్చిన ప్రోత్సాహం గురించి గుర్తు చేసుకుంటూ దూబే.. "కెప్టెన్, కోచ్ నాకు బౌలింగ్ చేస్తానని ముందే చెప్పారు. మాకు నీపై నమ్మకం ఉందని వారు అన్నారు. నా బౌలింగ్ కోచ్ నాకు చాలా విషయాల్లో సహాయం చేశారు. అవకాశం వచ్చినప్పుడు బౌలింగ్ చేసేందుకు నేను రెడీ అవుతున్నాను. ఈ రోజు నా ప్రదర్శన దాని రిజల్ట్" అని అన్నాడు. మోర్కెల్‌తో తన సంభాషణల గురించి దూబే చెబుతూ.. "ఇంగ్లాండ్ సిరీస్‌లో, అతను నాకు కొన్ని ముఖ్యమైన చిట్కాలను అందించాడు. అతను క్రీజ్‌ను ఉపయోగించుకుని, స్టంప్స్‌కు దూరంగా బౌలింగ్ చేయమని చెప్పాడు. అతను నా స్లో బంతులను మెరుగుపరుచుకోవడానికి సలహా ఇచ్చాడు. నేను చాలా కాలం నుండి దానిపై వర్క్ చేస్తున్నాను. అతను నా రన్-అప్‌ను కూడా అడ్జస్ట్ చేయడానికి సహాయం చేశాడు. ఈ మార్పుల వల్ల నేను బాగా బౌలింగ్ చేయగలుగుతున్నాను." అంటూ చెప్పుకొచ్చాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ తెలివిగా దూబేకు బౌలింగ్ అవకాశం ఇచ్చాడు. ఇది రాబోయే కఠినమైన మ్యాచ్‌లకు సిద్ధం కావడానికి భారత్‌కు సహాయపడింది. దూబే ప్రదర్శన జట్టు మేనేజ్‌మెంట్‌కు బౌలింగ్ కాంబినేషన్‌లో మరింత సౌలభ్యం ఇచ్చింది. ఆదివారం (సెప్టెంబర్ 14)న భారత జట్టు తన దాయాది పాకిస్తాన్‌తో దుబాయ్‌లో తలపడనుంది. ఈ హై-ఓక్టేన్ మ్యాచ్‌లో కూడా దూబే తన ఫామ్‌ను కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.



# మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అంపైర్లంతా మగువలే!



మహిళల వన్డే ప్రపంచకప్ 2025 నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి(ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. తొలిసారి మహిళలతో కూడిన పూర్తి స్థాయి అంపైర్ ప్యానెల్, మ్యాచ్ అఫిషియన్స్ జాబితాను ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరిగే ఈ టోర్నీలో షాండర్ ఫ్రిట్జ్, ట్రూడీ ఆండర్సన్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు. ఎంతో అనుభవం కలిగిన క్లైర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌లు 14 మంది సభ్యులతో కూడిన అంపైర్స్ ప్యానెల్‌లో ఉన్నారు. గత రెండు ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లు, 2022లో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పూర్తిగా మహిళా అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటికి 13 ఏళ్ల మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో మాత్రం ఇదే తొలిసారి. ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రశంసించాడు. ఈ నిర్ణయం మహిళల క్రికెట్‌ను మరింత ప్రోత్సహిస్తుందని, మరింత మంది మహిళలు ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంటారని చెప్పారు. 'మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఓ సంచన నిర్ణయం. ఇది మహిళల క్రికెట్ మరింత అభివృద్ధి చెందేలా చేస్తుంది. పూర్తిగా మహిళా మ్యాచ్ అధికారుల ప్యానెల్‌ను ప్రకటించడం ఓ రికార్డ్ మాత్రమే కాదు. క్రికెట్‌లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఐసీసీ చేస్తున్న కృషికి ప్రతిబింబం ఇది.'అని జై షా తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే 8 జట్లు బరిలోకి దిగుతుండగా.. ఆతిథ్య దేశాలైన భారత్, శ్రీలంక మధ్య సెప్టెంబర్ 30న గౌహతి వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. అంపైర్లు: లారెన్ ఏజెన్‌బాగ్, కాండస్ లా బోర్డే, కిమ్ కాటన్, సారా దంబనేవానా, షాతిరా జాకిర్ జెసీ, కెర్రిన్ క్లాస్టే, జననీ ఎన్, నిమలి పెరీరా, క్లైర్ పోలోసాక్, వ్రిందా రాఠీ, స్యూ రెడ్‌ఫెర్న్, ఎలోయిస్ షెరిడాన్, గాయత్రి వేణుగోపాలన్, జాక్వెలిన్ విలియమ్స్ మ్యాచ్ రిఫరీలు: ట్రూడీ ఆండర్సన్, షాంద్రే ఫ్రిట్జ్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా



తెలంగాణ
తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం





# 'తెలుసు కదా' టీజర్..

## తన మార్క్ డైలాగులతో అదరగొట్టిన సిద్దు!

యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న కొత్త చిత్రం 'తెలుసు కదా'. అక్టోబర్‌లో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తాజాగా సినిమా టీజర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఈ టీజర్‌లో సిద్దు మరోసారి తనదైన శైలి డైలాగ్ డెలివరీతో, ఎనర్జీతో ఆకట్టుకున్నారు.టీజర్ విడుదల చేయడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 17న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండటం విశేషం.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో సిద్దు సరసన ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీనిధి శెట్టి, మరో ప్రముఖ నటి రాశి ఖన్నా కథానాయికలుగా కనిపించనున్నారు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ఎవరో వచ్చి నా స్థానం లాక్కుంటారని భయపడ్డా : సమంత



ఒకప్పుడు వరుస సినిమాలు, బ్లాక్‌బస్టర్ హిట్లు, టాప్ జాబితాలో స్థానం... వీటినే విజయానికి కొలమానంగా భావించానని అగ్ర కథానాయిక సమంత అన్నారు. తన స్థానాన్ని ఇంకెవరైనా భర్తీ చేస్తారేమోనన్న భయంతో, తన ఆత్మగౌరవాన్ని పూర్తిగా నంబర్లతోనే ముడిపెట్టి చూశానని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. నిర్మాతగా 'మా బంగారు తల్లి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్, వ్యక్తిగత ఆలోచనలపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.గతంలో తన ఆలోచనా విధానం గురించి వివరిస్తూ, "గ్యాప్ లేకుండా సినిమాలు చేయడమే సక్సెస్ అని బలంగా నమ్మేదాన్ని. ఏడాదికి ఐదు సినిమాలు విడుదలైన రోజులు కూడా ఉన్నాయి. దాన్నే పెద్ద విజయంగా భావించి అపోహ పడ్డాను. ఎప్పుడూ టాప్ 10 నటీనటుల జాబితాలో ఉండాలని, భారీ బ్లాక్‌బస్టర్లు అందుకోవాలని లెక్కలు వేసుకునేదాన్ని" అని సమంత గుర్తుచేసుకున్నారు.అయితే, ఇప్పుడు తన ఆలోచనల్లో పూర్తి మార్పు వచ్చిందని సమంత స్పష్టం చేశారు. "గత రెండేళ్లుగా నేను సినిమాలు చేయలేదు. టాప్ 10 జాబితాలో కూడా లేను. నా దగ్గర రూ. 1,000 కోట్ల సినిమాలు లేకపోయినా, ఉన్నంతలో చాలా సంతోషంగా జీవిస్తున్నాను. ఒకప్పుడు నా స్థానాన్ని ఎవరైనా భర్తీ చేస్తారేమోనని నిరంతరం భయపడేదాన్ని. నా ఆత్మగౌరవం మొత్తం ఆ నంబర్ల మీదే ఆధారపడి ఉందని అనుకునేదాన్ని. కానీ ఇప్పుడు ఆ ఆలోచనా ధోరణి నుంచి పూర్తిగా బయటకు వచ్చేశాను" అని ఆమె తెలిపారు.ప్రస్తుతం నటనకు కొంత విరామం ఇచ్చిన సమంత, నిర్మాతగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. త్వరలోనే ఆమె నిర్మించిన 'మా బంగారు తల్లి' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు

# పేరు మార్చుకున్న లిటిల్ హార్ట్స్ బ్యూటీ..



గాయనిగా కెరియర్ మొదలుపెట్టి అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ సినిమాతో హీరోయిన్ గా మారిన శివాని నాగారం గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' సినిమాతోనే వెలుగులోకి వచ్చిన ఈమె ఈ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా అటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ భారీగా పెరిగిపోయారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఈ ఒక్క సినిమా విజయం సాధించడంతో ఈమె పేరు మార్చుకున్నట్లు సమాచారం. మరి శివాని నాగారం పెట్టుకున్న కొత్త పేరు ఏంటి ? ఎందుకు తన పేరును మార్చుకుంది? అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. సాధారణంగా ఏ రంగంలో అయినా సరే వ్యక్తులు అదృష్టం కోసం తమ పేర్లను మార్చుకోవడం లేదా తమ పేరులోని అక్షరాలను మార్చుకోవడం లాంటివి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే లిటిల్ హార్ట్స్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శివాని కూడా తన పేరును మార్చుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. దీంతో ఈ విషయం కాస్త ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్ గా మారిపోయింది. అసలు విషయంలోకి వెళ్తే.. సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ ముద్దుగుమ్మ.. లిటిల్ హార్ట్స్ తో సంచలన విజయం అందుకుంది. కేవలం రూ. 2కోట్ల బడ్జెట్ తో వచ్చిన ఈ సినిమా ఏకంగా రూ. 20 కోట్లకు పైగా వసూలు చేసింది. థియేటర్లలోకి వచ్చి వారం కూడా కాలేదు అప్పుడే సంచలనం సృష్టిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మౌళి సరసన హీరోయిన్ గా శివానీ కాత్యాయని ఆకుల పాత్ర పోషించి.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో అందర్నీ అలరించడమే కాకుండా ఈమె పోషించిన ఈ పాత్ర కూడా ఈమెకు మంచి పేరు తీసుకు వచ్చింది. పైగా ఈ సినిమాలో ఈమె పేరు మీద ఉన్న రెండు పాటలు కూడా భారీ ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్నాయి. దీంతో ఈ పాత్ర ఈమె పై శాశ్వత ముద్ర వేసిందని చెప్పవచ్చు. అందుకే కాత్యాయని పాత్రకు వచ్చిన స్పందనను చూసి శివాని తన అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన ఇంస్టాగ్రామ్ హ్యాండిల్ ను శివాని నుండి కాత్యాయని ఆకులగా మార్చుకుంది. ప్రస్తుతం ఈ పేరు తనకు ఇష్టమైన పేరుగా మారిపోయింది అని..ఈ పాత్ర పై ప్రేక్షకులు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపింది. ఇలా అభిమానుల ఆదరణను చూసి తన పేరును మార్చుకోవడంతో అభిమానులు కూడా ఈమె నిర్ణయం పై ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి అయితే శివాని ఇప్పుడు తన పేరును మార్చుకొని కాత్యాయని ఆకుల గా మారిపోయింది మొత్తానికైతే ఒక్క సినిమా విజయంతో ఆ సినిమాలోని పాత్రని ఇప్పుడు తన పేరుగా మార్చుకున్న ఈమెకు మునుముందు ఎలాంటి అవకాశాలు లభిస్తాయో చూడాలి.

# తెరపై అద్భుతాలు చేసే 'మిరాయ్'




ఈ మధ్య కాలంలో ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించడమనేది ఒక ప్రధానమైన టాస్క్ గా మారింది. థియేటర్స్ కి ఆడియన్స్ రావాలంటే .. రావాలని వాళ్లకి అనిపించాలంటే, ఆ సినిమాలో కొత్తగా ఏదో విషయం ఉండాలి. ఈ సినిమాను థియేటర్ లో చూస్తేనే బాగుంటుందనే నమ్మకం కలగాలి. అద్భుతమైన విజువల్స్ తెరపై పండుగ చేస్తాయని అనిపించాలి. అప్పుడే థియేటర్స్ కి జనాలు వస్తున్నారు. అలాంటి ఒక బలమైన నమ్మకాన్ని కలిగించిన సినిమాగా 'మిరాయ్' కనిపిస్తోంది. 'మిరాయ్' .. అర్థమేదైనా సౌండింగ్ తో ఈ టైటిల్ కనెక్ట్ అయింది. పోస్టర్లు .. ట్రైలర్ మరింత బజ్ ను క్రియేట్ చేస్తూ వెళ్లాయి. 'హనుమాన్' సినిమాతో తేజ సజ్జ సంపాదించుకున్న క్రేజ్ .. విశ్వప్రసాద్ వంటి నిర్మాత ఈ సినిమాను నిర్మించడం .. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రిలీజ్ చేస్తుండటం .. సోషియో ఫాంటసీని టచ్ చేయడం .. విజువల్స్ పరంగా అద్భుతాలు చేయనుండటం .. ఈ సినిమాపై అంచనాలు పెంచుతూ వెళ్లాయి. ఇక మంచు మనోజ్ విలనిజం అదనపు బలంగా మారనుంది. రేపే ఈ సినిమా థియటర్లలో దిగనుంది. ఈ కథపై నిర్మాత విశ్వప్రసాద్ బలమైన నమ్మకంతో ఉన్నారు. ఎందుకంటే క్రితం ఏడాది తాను నిర్మించిన మూడు సినిమాలు భారీ నష్టాలను తెచ్చిపెట్టాయని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అయినా ఆయన వెనకడుగు వేయకుండా చేసిన సాహసం ఇది. ఆయన లాంటి ఒక నిర్మాత ఇండస్ట్రీకి చాలా అవసరమనే అభిప్రాయాలు వినిపించాయి. మరి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న ఈ సినిమా, ఆయనను నష్టాల భారీ నుంచి బయటపడేస్తుందేమో చూడాలి.

# చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ... ఉబ్బితబ్బిబ్బవుతున్న పొలాకి విజయ్



మెగాస్టార్ చిరంజీవి స్టెప్పులకు దర్శకత్వం వహించడం ప్రతీ డ్యాన్స్ మాస్టర్‌కు ఒక చిరకాల స్వప్నం. అలాంటి అరుదైన గౌరవాన్ని యువ కొరియోగ్రాఫర్ పొలాకి విజయ్ దక్కించుకున్నారు. ఆయన తన ఆరాధ్య నటుడైన చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడంతో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. చిన్నప్పటి నుంచి తాను ఎవరినైతే చూసి స్ఫూర్తి పొందానో, అలాంటి వ్యక్తికే డ్యాన్స్ కంపోజ్ చేయడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానని సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు.ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' అనే చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నయనతార కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం ఓ కీలకమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు నృత్యరీతులు సమకూర్చే బాధ్యతను పొలాకి విజయ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా విజయ్ తన ఎక్స్ ఖాతాలో ఓ భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టారు."చిన్నప్పటి కల ఇది. ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో, ఎవరి స్టెప్పులతో డ్యాన్స్‌పై ఇష్టం పెంచుకున్నానో, ఎవరిని చూసి ఇండస్ట్రీకి రావాలని బలంగా అనుకున్నానో, అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన మెగాస్టార్ చిరంజీవి గారికి కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం దేవుడిచ్చిన పెద్ద బహుమతి. 2025 నా జీవితంలో మరిచిపోలేని సంవత్సరం అవుతుంది,"

# భారీ రేటుకి 'అఖండ 2' ఓటీటీ రైట్స్



నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రాబోతున్న 'అఖండ 2' చిత్రం విడుదల కాకముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ సినిమా డిజిటల్ ప్రసార హక్కులను ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కైవసం చేసుకున్నట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ డీల్ విలువ రూ. 80 కోట్లకు పైగా ఉంటుందని సమాచారం. బాలకృష్ణ కెరీర్‌లోనే ఒక సినిమాకు ఓటీటీ రూపంలో ఇంత భారీ మొత్తం రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.గతంలో వచ్చిన 'అఖండ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఆ సినిమాకు కొనసాగింపుగా వస్తున్న 'అఖండ 2'పై ప్రేక్షకులు, వ్యాపార వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకునే నెట్‌ఫ్లిక్స్ ఇంత పెద్ద మొత్తానికి హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ డీల్ విషయం ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.మరోవైపు, ఈ చిత్రాన్ని ముందుగా దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే, అదే రోజున పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఓజీ' కూడా విడుదల కానుండటంతో, బాక్సాఫీస్ వద్ద పోటీని నివారించేందుకు 'అఖండ 2' విడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.'సింహా', 'లెజెండ్', 'అఖండ' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత బాలయ్య-బోయపాటి కలయికలో వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ అచంట, గోపీచంద్ అచంట నిర్మిస్తున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని నందమూరి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్, సంయుక్తా మీనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో కనిపించనున్నారని తెలుస్తోంది. ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656